ఈ వారం
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
కడపటి

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 16-10-1959 THE ANDHRA PATRIKA, MADRAS 6 పుటలు 7 నయాపైసలు

301043

కే. వీ. రావు గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము

NEWSPAPER FILE COPY

తెలంగాణాలో నీటిసరఫరా డ్రైనేజీ పథకాలకు గ్రాంట్లిచ్చే పద్ధతికి స్వస్తి

స్థానిక సంస్థలకు ధనసహాయం అప్పు రూపంలోనే ఇవ్వాలని ప్రభుత్వాలోచన

ఆంధ్రలో పద్ధతి అనుసరణ: డిసెంబర్ శాసనసభ సమావేశంలో చట్టం సవరణకు బిల్లు

హైదరాబాద్, అక్టోబరు 15: తెలంగాణాలోని స్థానిక సంస్థలకు డ్రైనేజీ నీటి సరఫరా పథకాలకు ఇక ముందు గ్రాంట్లు ఇవ్వరాదని, ఇచ్చే ధన సహాయం యావత్తూ ఋణం రూపంలోనే ఉండాలని ప్రభుత్వం సంకల్పించినట్లు స్థానికసంస్థల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు పత్రికా విలేఖరులకు వెల్లడించారు.

ఇంతవరకు ఈ సహాయాన్ని మూడు వంతులు విరాళముగాను ఒక వంతు అప్పుగాను ఇస్తున్నారు. ఈ పద్ధతి తెలంగాణాలో మాత్రమే అమల్లో వుంది. ఇప్పుడు అక్కడ కూడా ఆంధ్ర ప్రాంతంలో వున్న పద్ధతినే ప్రభుత్వం వారు అనుసరించబడితున్నట్లు ఇందువల్ల వ్యక్తం అవుతున్నది.

రాష్ట్ర శాసనసభ డిసెంబరు సమావేశంలో గ్రామ పంచాయతీల బిల్లు, పురపాలక సంఘాల బిల్లు దర్పణ రాగల సవరణలు, ఆ సందర్భంలో పంచాయతీ బిల్లులో ఈ మార్పు జరుగుతుందని మంత్రి శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

ఈ బిల్లు చట్టాలు అయితే ఆంధ్ర లోను, తెలంగాణాలోను ఒకే పద్ధతి ఏర్పాట్లు అమల్లోకి వస్తాయి. కాబట్టి అంతటా స్థానిక స్వపరిపాలన పథకాలు జరిగేందుకు వీలుగా ఈ బిల్లులు తయారు అయినాయి.

మంత్రివర్గ స్థాయిలో జరుగనున్న భారత - పాకిస్తాన్ సరిహద్దు చర్చలలో పాల్గొనేందుకు వచ్చిన పాకిస్తాన్ మంత్రిమండలి ప్రతినిధులు వీరికి శాస్త్రీయ విదేశాంగ మంత్రి లెఫ్టి, జనరల్. కె. యం. షేక్ స్వాగతం పలికిస్తున్నారు.

సరిహద్దు సంఘటనల నివారణకు భారత-పాక్ చర్చలు ప్రారంభం

ఫలోన్ముఖం కావచ్చని పంత్, షైక్ ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15: భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సరిహద్దు సంఘటనల నివారణకు ఉద్దేశించిన సమాలోచనలు నేటి మధ్యాహ్నంనుంచి రాష్ట్రపతి భవనంలో సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో ప్రారంభమైనాయి. తూర్పు పాకిస్తాన్‌తో అస్సాం, బెంగాల్‌లకుగల సరిహద్దుల సమస్యలు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశాలుగా వున్నాయి.

ఈ సమాలోచనలలో పాల్గొనడానికి వచ్చిన పాకిస్తాన్ దేశీయ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ షైక్ నేటి ఉదయం భారత దేశీయమంత్రి పండిట్ పంత్ ను కలుసుకొని ప్రారంభ సమాలోచనలు జరిపారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రితో 80 నిముషాల సేపు చర్చలు జరిపిన పిమ్మట పండిట్ పంత్ విలేఖరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ మంత్రితో తాను జరిపిన చర్చలు "స్నేహపూర్వకంగా ఆత్మీయతంగా, సహాయ పూర్వకంగా" వున్నాయన్నారు. ఇంకా కొన్ని రోజులు ఉభయదేశాల ప్రతినిధుల మధ్య సమాలోచనలు జరగవలసి వున్నందువల్ల వీనిని ప్రారంభ సమాలోచనలని కూడా అన్నవే చెప్పరాదన్నారు. అయితే ఈ చర్చలు పంతొక్కటికరంగా సాగగలవని నమ్మకం తనకు కలవన్నారు.

మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమైన ఈ చర్చలలో భారత ప్రభుత్వం తరఫున మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, కామన్‌వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయ్, పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వర దయాళ్, తూర్పు ప్రాంతం సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఎస్. పి. పి. థోరట్, విదేశాంగశాఖ డైరెక్టర్ శ్రీ కె. పి. బూజోస్, పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, త్రిపురా చీఫ్ కమిషనర్ పాల్గొన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం తరఫున దేశీయ మంత్రి శ్రీ షైక్‌తోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కె. జి. ఖ్రాస్, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జఫార్, ఆ ప్రాంతం సైన్యాధిపతి మేజర్ జనరల్ టిక్కా రోషన్ రెవన్యూ బోర్డు సభ్యుడు ఎస్. ఎం. హుస్సేన్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ అతుల్లా, సర్వే శాఖ డైరెక్టరు శ్రీ ఘుర్కీ వున్నారు.

వారు శుక్రవారం ఉదయం, శనివారం ఉదయంకూడా ఢిల్లీలో చర్చలు జరుపుతారు. శనివారం మధ్యాహ్నం కలకత్తా మీదుగా ఢాకాకు వెళ్ళి 2 రోజులు ఉండి చర్చలు జరిపి, 21 నాటికి ఢిల్లీకి వచ్చి తుది సమాలోచనలు కొనసాగిస్తారు.

పాకిస్తాన్ దేశీయ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ షైక్ శుక్రవారంనాడు అధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుంటారు కూడా.

నెహ్రూ అయూబ్‌ల నిర్ణయం

భారత-పాకిస్తాన్ సరిహద్దు సమస్యపై జరుగనున్న చర్చలలో పాల్గొనడానికిగాను నిన్నను ఇక్కడికి వచ్చిన పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. యం. షైక్ ఈ సమాలోచనలవల్ల ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత మన్నికగల అవకాశాలు ఏర్పడి, ప్రధాని నెహ్రూ, అధ్యక్షుడు జనరల్ అయూబ్ పాంథిస్తున్నట్టుగా 'ఇరుగు

(4 వ పేజీ చూడుడు)

భాయీ సాబ్

"నీకు అట్లాస్ కావాలా? బాంబాయి విభజన పూర్తికానీయ్; సరిహద్దులు స్థిరపడగానే కానిపెడతాలే."

లోంగ్లూ నుంచి చైనాదళాలతరలింపు

షిల్లాంగ్, అక్టోబరు 14: చైనా గస్తీ దళాలు కొన్ని లోంగ్లూ కాపలా స్థావరం నుంచి ఉత్తరంగా వాలుగల ప్రదేశాలకు మరొకానికి తరలిపోయినట్టు, నేటి యుద్ధక్షేత్రరేఖల్లో జరిగినవని అని, ఇప్పటికీ చైనా ఆక్రమణలోనే లోంగ్లూ వున్నదని అభిజ్ఞ వర్గాలు పేర్కొంటున్నవి.

భారత సైనికదళాలు లోంగ్లూ దక్షిణంగా రెండు మైళ్ళ దూరానికి చేరినట్ట.

తిరుపతి దేవస్థానానికి రు. 50 వేల ఆస్తి దానం

కాకినాడ, అక్టోబరు 14: పుంగనూరు కాకినాడ కాకినాడ గ్రామ నివాసస్థుడు కోనేటి కామయ్య సమర్పించిన శ్రీ వెంకట రాయప్ప తిన యావత్తు శ్రీవారి-వకాశ్రీనివాసుడు రూ. 50,000 విలువగల చేసే ఆస్తిని తిరుమల, తిరుపతి వేంకటేశ్వరస్వామికి శ్రీవారికి ఇచ్చారు. 26-6-1959 న ఇందుకు సంబంధించిన కాగితపత్రాలు క్రాయించి ఇచ్చినట్లు దాతకు తరఫున శాస్త్రజ్ఞులు శ్రీ మునిస్వామి గ్రాహ్యపత్రాన్నిచ్చారు.

బండారనాయకే హత్య

బౌద్ధ మతాచార్యునితో మరి ముగ్గురి అరెస్టు

కొలంబో, అక్టోబరు 14: సింహళ ప్రధాని శ్రీ సొలమన్ బండారనాయకే హత్యకుసంబంధించి ప్రముఖ బౌద్ధ మతాచార్యుడు రిచర్డ్ అబ్బరక్షిత థేరో, శ్రీ పి. అమరసింగ్, శ్రీ కె. పి. జయసుందర్‌లను పోలీసులు పోలీసు అధికారులు అరెస్టు చేశారు.

మాజీ మంత్రులని తెలుపుతున్నారు కొలంబో ఎస్టేట్ పోలీసు సర్జన్ వద్ద ఉన్నారు. పోలీసు అధికారులు వీరిని విచారిస్తున్నారు.

ఇంజనీరు భార్య హత్య

గజపతిరావు నాయుడిపై నేరాన్ని సెషన్స్ విచారణకు పంపుతూ మేజిస్ట్రేట్ తీర్పు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

విజయవాడ, అక్టోబరు 15: ఈ ఏడాది ఆగస్టు 10 వ తేదీన రివాల్వర్ కాల్చి భార్య కమలమ్మను హత్యచేసిన నేరాన్ని విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు గజపతిరావు నాయుడుపై ఆరోపిస్తూ స్థానిక రెండవ తరగతి జ్యుడిషియల్ మాజిస్ట్రేట్ శ్రీ పి. ఎస్. సుబ్బయ్య నేడు అభియోగాన్ని జిల్లా సెషన్స్‌కోర్టులో విచారణకు పంపారు.

భారతీయ శిక్షాస్మృతి 302 వ నిబంధనక్రింద ముద్దాయిపై నేరం ఆరోపిస్తూ మాజిస్ట్రేట్ ఇలా పేర్కొన్నారు: "విజయవాడ గవర్నమెంటుపేటలోని మీ బంగాళా రెండవ అంతస్తు దక్షిణ వరాండాలో 10-8-1959 వ తేదీన ఉదయం సుమారు 7 లేక 7-30 గంటలకు కమలమ్మను ఆమె పిల్లు మీద రివాల్వర్‌తో కాల్చి బుద్ధిపూర్వకంగా హత్య చేశారు."

ఈ నేరాన్ని పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎస్. రామచంద్రన్ క్రైమ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు శ్రీ ఎమ్. లక్ష్మణ్యయ్య దర్యాప్తు చేశారు. మాజిస్ట్రేట్ కోర్టులో

(4 వ పేజీ చూడుడు)

చైనా మైత్రిని భారత్ తిరస్కరించిందట

పెకింగ్‌కు పంచన్‌లామా వంతపాట:

హాంగ్ కాంగ్, అక్టోబరు 15: సరిహద్దు వివాదం విషయంలో చైనాపట్ల భారత్ వైఖరి "బాధాకరంగా" ఉందని పంచన్‌లామా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పెకింగ్ లో పార్లమెంటరీ స్థాయిలో సంఘ సమావేశంలో పంచన్‌లామా ప్రసంగిస్తూ "చైనా, భారత్‌ల చారిత్రక సామ్రాజ్యవాదుల అధికత్వం వల్ల జాతీయతలు పడినవి. తరతరాలుగా యుగయుగాలుగా మిత్రరాజ్యాలుగా వున్నవి. సరిహద్దు సమస్యను న్యాయంగాను, మైత్రీపూర్వకంగాను పరిష్కరించడానికి చైనా అవలంబించిన విధానాన్ని భారతదేశం హర్షించవలసింది, గ్రహించవలసింది. చైనా ప్రతిపాదనలను భారత్ ఖాతరుచేయకపోవడం శోచనీయం' అని అన్నారు.

పంచన్‌లామా ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

'భారత్ తమకు కావాల్సిన వ్యవహరించ ప్రయత్నించింది. అక్రమమైన మాజాన్ రేఖను దాటించి చైనా భూభాగాల లోనికి సేనలను పంపింది: ఇది మాకు బాధను, వ్యధను కలిగించకమానదు.

'ఇక ఐక్యరాజ్యసమితి సంగతి. టిబెట్ సమస్యను చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. సమితి ప్రణాళికను ధిక్కరించి, ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించి, ఉద్రిక్తత తగ్గింపు కృషికి అవరోధం కల్పించేందుకై అమెరికాకు, దాని ఉపగ్రహ రాజ్యాలకు సమితి అధికారమివ్వడం శోచనీయం."

చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్ష

దలైలామా ప్రతినిధి విమర్శ

న్యూయార్క్, అక్టోబరు 15: దలైలామా ప్రతినిధి శ్రీ గ్యాలో థొండుప్ నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చైనా టిబెట్‌లో చర్యలు తీసుకొనడానికి కారణం సైనిక లక్ష్యాలేనని పేర్కొన్నారు.

భారత, బర్మా, భూటాన్, నేపాల్‌లపై పాడి తిలపెట్టే చైనా కమ్యూనిస్టులు టిబెట్‌ను ఆక్రమించుకొన్నారని తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

దలైలామాకు ఆశ్రయమిచ్చినందుకు భారత్‌కు కృతజ్ఞత తెల్పారు. సమితిలోని పోలియట్ ప్రతినిధివర్గాన్ని తాను కలుసుకొనబోతున్నట్లు వెల్లడించారు.

భారత్‌పై రష్యా దాడిచేస్తే.... "మనిలా రాజ్యాల" సహాయం: కేసీ వివరణ

వాషింగ్టన్, అక్టోబరు 15: భారత్ టిబెట్‌లో చైనా చర్యలను రష్యా బలపరుస్తున్నదని తాను అనుకోవడం లేదనే, పెకింగ్ ఆదేశానుసారమే చైనా దళాలు అట్టి చర్యలు తీసుకొన్నదని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి శ్రీ రిచర్డ్ కేసీ నేడు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధితో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నారు.

"ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థలో చేరని భారత, ఇండోనేషియా వంటి దేశాలపై రష్యా దాడిచేసే ఆ రక్షణ వ్యవస్థ బాధితదేశాలకు సహాయం చేస్తుందా? అని ఒకరు ప్రశ్నించగా "సహాయం చెయ్యవలసిన నైతిక బాధ్యత వున్న"దని తాను అభిప్రాయపడుతున్నానని శ్రీ కేసీ సమాధానమిచ్చాడు.

ఆల్జీరియా సమస్యపై డిగాలీ పార్టీలో చీలికలు

9 మంది ప్రముఖుల రాజీనామా

పారిస్, అక్టోబరు 15: ఫ్రెంచి పార్లమెంటులో డిగాలీ పార్టీగా 219 మంది సభ్యులతోవున్న న్యూ రిపబ్లిక్ యూనియన్ పార్టీనుంచి తొమ్మిదిమంది సభ్యులు గత రాత్రి ఆ పార్టీనుంచి ఆల్జీరియా సమస్యపై అభిప్రాయభేదంవల్ల రాజీనామా చేశారు. పార్లమెంటులో పెద్ద మెజారిటీవున్న ఈ పార్టీనుంచి రాజీనామా చేసినవారిలో నలుగురు ఆల్జీరియా తిరుగుబాటులో ప్రముఖపాత్ర వహించినవారుగా వున్నారు.

ఆల్జీరియా తిరుగుబాటువల్ల నేర్పాంతులో గతవిడాది జనరల్ డిగాల్ అధికారానికి వచ్చేవరకు అశాంతి లభించిందికూడా.

ఆల్జీరియా సమస్యపై ప్రస్తుతం ఫ్రెంచి పార్లమెంటులో చర్చ జరుగుతున్నది. ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ మెజారిటీ వోట్లువచ్చినా, చర్చ ఘోరణి ఎవ్వరికీ సంతృప్తి కలిగించడం లేదు. కాగా పార్టీలో చీలికలుమాత్రం పెరిగిపోగలవని అందరూ భావిస్తున్నారు.

ఆల్జీరియా సమస్యా పరిష్కారానికి జరుగుతున్న ప్రయత్నాలు "ప్రస్తుతం వున్న సున్నితమైన దశలోనే డిగాల్ ప్రభుత్వానికి చిక్కులు కలిగించే ధోరణి పార్టీ సభ్యులలో కనిపించరాదనే విషయం నిస్సందేహానికి నేటిరాత్రి పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రధాని శ్రీ మైకేల్ డెబ్రే ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఆల్జీరియాకు విడిపోవడం, ఫ్రాంసులో అంతర్భాగంగా వుండడం ఫ్రాంసుకు అనుబంధంగా వుండడం అనే మూడుమార్గాలలోను ఏదో ఒకటి ఎన్నుకోవాలని ఆల్జీరియాకు జనరల్ డిగాల్ చేసిన సూచనలలో, పార్టీ సభ్యులు ఏదో ఒక సూచనను బలపరుస్తూ ఇప్పుడేయుంగుకువచ్చి డిగాల్‌కు చిక్కులు కలిగించవలదని విజ్ఞప్తి చేశాడట. ఆ తరువాతనే పార్టీనుంచి ఈ తొమ్మిదిమంది ప్రముఖులు రాజీనామా ప్రకటన చేశారు.

రాజీనామాచేసిన వారిలో ఉత్తర ఫ్రాంసులోని పారిశ్రామిక ప్రముఖుడు యం. డెల్ బిక్ ఒకరు ఆయన వయస్సు 37 గత ఏడాది మేనెలలో ఈ సూచన పారిస్-ఆల్జీరియాల మధ్య తిరుగుతూ, ఆల్జీరియా నాయకులతో చర్చలు జరిపారు. ఆ తరువాతనే అల్లర్లు జరిగి వందమంది ఆల్జీరియా ప్రజా రక్షణ సంఘం ఏర్పడింది. దానికి ఈయనడు పాధ్యక్షుడు కూడా.

కలోనిల్ థోమజో, శ్రీ యం. ఆరిసీలు కూడా రాజీనామా చేశారు. ఆల్జీరియాలో మేనెలలో జరిగిన తిరుగుబాటు పిమ్మట కార్సికాను కైవశం చేసుకొనడంలో వీరు ప్రముఖ పాత్ర వహించారు. ఆల్జీరియా పూర్తిగా ఫ్రాంసులో విలీనం కావాలని వీరు వాదిస్తున్నారు.

పార్టీనుంచి ఇంకా కొన్ని రాజీనామాలు రాకపోవునని శ్రీ ఆరిసీ నేటి రాత్రి సూచించాడు.

ఇలా రాజీనామా చేసిన వారందరు నేటిరాత్రి ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఆల్జీరియాకు జనరల్ డిగాల్ చేసిన మూడు సూచనలలోను ఏదో ఒకటి ఎన్నుకొనే స్వేచ్ఛను పార్టి సభ్యులకు సెప్టెంబరు 16 తేదీ సమావేశంలో యిచ్చామని వివరించారు. ఆల్జీరియా పూర్తిగా ఫ్రాంసులో విలీనం కావాలనే తమ వాంఛకు అవకాశం లేనందున పార్టీనుంచి వైదొలగి విడిచినట్లుగా స్పష్టం చేశారు.

జంటనగరాల కార్పొరేషన్ల విలీనం

జూన్‌లో ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 15: ఈసారి జరిగే పురపాలక సంఘాల ఎన్నికలు హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్‌ల స్థానే విశాల హైదరాబాద్‌కే జరుగగలవని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

ఈ రెండు నగరాల పురపాలక సంఘాలకు మామూలుగా వచ్చే సంవత్సరం జూన్‌లో జరుగవలసి వుంటుంది.

ఆలోగ రెండు నగరపాలక సంఘాలను విలీనం చేయుటకు వీలుగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ల చట్టమును సంస్కరిస్తారు. ఈ సవరణ చట్టం కూడా తయారై సిద్ధంగా వున్నట్టు తెలుస్తోంది.

ఈ విలీనమునకు హైదరాబాద్ కార్పొరేషన్ సుముఖంగా వుంది. కాని సికింద్రాబాద్ పౌర ప్రతినిధుల అభిప్రాయం ఈ విషయంలో భిన్నంగా తుదకే సంగతి [illegible]

టెండరు నోటీసు

అత్తిలి పంచాయతీ

యీ దిగువచూపిన పప్లయి నిమిత్తం టెండర్లు వేయబడిన టెండర్లు 26-10-59 తేదీ పాయంత్రం 4 గంటలవరకు పదగు పంచాయతీ స్పెషలు ఆఫీసువారికి తెరుచుకొనబడును. అందుకు పంపించిన మరతులు వగైరా పంచాయతీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

"పంచాయతీ మానియల్ మరియు ఇతర ఫీరియడు సిబ్బందికి దుస్తులకు గాను మిస్సీ కంపెనీవారి బి-11. కాకిడ్రిల్లు నమూనాతో 42. నిక్కర్లు-8 బుషవరులు, 42 మిలిటరీ జాన్ పాండుమరులు, పక్కా రంగు సేతనమూనాతో 22 జాకెట్లు, 40 నెం. 7 గజ పక్కా సేతరంగు పీరలు 22. 40 నెం. 8 గజ పక్కా సేతకండువాలు పప్లయి చేయవలయును.

ప్రపోజిట్లు ... రు. 25 లు.

ఎస్. వి. చలపతిరావు,
స్పెషలు ఆఫీసరు.
అత్తిలి, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రకటన

యడవల్లి రామరావుకు,

నీవు యిల్లు వదలి వెళ్లినప్పటినుండి ఇందిర ప్రమాదస్థితిలో నున్నది. మీ అన్న రామునగూడ నీవు ఏమైనావో అని చింతతో చాల విచారముగా వున్నాడు. ఈ ప్రకటన చూచినవెంటనే బీరాల పచ్చి రెండు ప్రాణములను నిలబెట్టవలసినది. పెండ్యాల గురులింగయ్య.

కావలెను

80 హార్సుపవర్ మార్టల్ డీమ్ యింజను 80' పొడవు 7' డయామీటరు 160 ప్రమరుగల లాంక్ షైరు బాయిలరీ వర్కింగు ఆర్డరులో వున్నది కావలెను. వివరములకు యీ క్రింద అడ్రసుకు వ్రాయవలెను.

చోడిశెట్టి రెడ్డియ్య నన్ను
ధాన్యం, బియ్యం వ్యాపారం
పాలకొల్లు (పశ్చిమ గోదావరి)
ఆంధ్ర ప్రదేశ్.

మాక్మిలన్‌కు నెహ్రూ అభినందనలు

న్యూఢిల్లీ, అక్టో 13: ఈ ఎన్నికలలో శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, ఆయనపార్టీ, మళ్ళీ ఎన్నికకావటాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ మాక్మిలన్‌కు అభినందనలు పంపారు.

లారీ, బస్సు అమ్మకము

ఈక్రింది వివరములు గల లారీ, బస్సు విక్రయింపబడును. కొనదలచినవారి నుండి ప్రిన్సిపాల్, ఉస్మానియా కాలేజి, కర్నూలు, వారు ఆఫర్లు కోరుచున్నారు.

(1) లారీ-3 టన్నులు, 4X2 జి. ఎస్. ఫోర్డు 218 T. B. A. 475208. టైర్లు ట్యూబులు లేవు.

(2) లారీ-do-do- 30 సీట్ల బస్సుగా మార్చబడినది. టైర్లు ట్యూబులు లేవు. B. A. 341379. ఈ రెండు బండ్లున్ను, తనిఖీచేయగోరువారు, ఉస్మానియా కాలేజి, కర్నూలు, (ఆంధ్ర ప్రదేశ్) ఆవరణలో చూడవచ్చును.

ఎం. హెచ్. రహమాన్,
ప్రిన్సిపాల్.
ఉస్మానియా కాలేజి, కర్నూలు.

విశాఖపట్నం పోర్టు

టెండరు నోటీసు

విశాఖపట్నం రేవువద్ద మాంగనీస్, ఇనుము, ఇతర లోహముల ముడి సరుకులను సర్దుటకు కంట్రాక్టు.

తేదీ 8-12-59 నుండి ఒక యేడాది కాలము పై పని చేయుటకు అనుభవపరులైన కంట్రాక్టర్లనుండి నిర్ణయించిన ఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండరుఫారములు కావలసిన వారు పెట్టు 1 టికి రు 5 (అయిదు రూపాయలు) చొప్పున చెల్లించి, ట్రాఫిక్ మేనేజరు, విశాఖపట్నం పోర్టు వారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము రద్దు స్థితిలో గాని తిరుగు జమరాదు. పోస్టుద్వారా దరఖాస్తుఫారములు పంపగోరు టెండరర్లు ఫారము ఖరీదుతోటి, తగినంత పోస్టేజి ఖర్చులు కూడా పంపవలెను.

3. కవరుపైన "మాంగనీసు, ఇనుము, ఇతర లోహముల ముడి సరకును సర్దుబాటు చేయుటకు టెండరు" అని వ్రాసి సీలువేసిన కవరులో రిజిస్టరు పోస్టులో ట్రాఫిక్ మేనేజరుకు పోస్టులో పంపవలెను లేదా వారి ఆఫీసులోని టెండరు బాక్సులో వేయవలెను. ఈ టెండర్లు వారికి 1959 నవంబరు 4 వ తేదీ బుధవారము మ॥ 2 గంటలకుముందుగా చేరవలెను. అదే దినము ట్రాఫిక్ మేనేజరు వారి ఆఫీసులో, హాజరుకాగోరు టెండర్ల సమక్షమున టెండరు కమిటీవారిచే మధ్యాహ్నం 2-30 గంటలకు, దాఖలైన టెండర్లు తెరువబడును.

4. విశాఖపట్నం పోర్టువారి కంట్రాక్టర్ల పట్టీలో లేనివారు టెండర్లు పంపదలచినయెడల, వారు తమ టెండర్లతో తమకు ఇట్టి పనులలోగల అనుభవమునకు తగిన ఆధారము నిదర్శనములన్నూ (ఆటెస్టెడ్ కాపీలున్నూ) తమ ఆర్థిక సుస్థిరతకు నిదర్శనములున్ను పంపుకొనవలెను. లేనంతట టెండర్లు అంగీకరించుటకు ఆలోచింపబడవు.

5. విశాఖపట్నం పోర్టు, చీఫ్ అకౌంటెంటు వద్ద యీ టెండరుకు ధరావత్తు సొమ్ముగా రు 1000 (వెయ్యి రూపాయలు మాత్రం) చెల్లించిపొందిన రశీదు నెంబరు, తేదీ టెండరులో నమోదు చేయవలెను. లేదా సదరు రశీదునే ఒరిజినలులో టెండరుకు జతపర్చి పంపవలెను. ఈవివరములు తెలుపని టెండర్లు ఆలోచనకు తీసికొనబడవు. విజయము పొందిన టెండరర్లకు ధరావత్తు సొమ్ము 30 దినములలోగా వాపసుచేయబడును. అంగీకరింపబడిన టెండరర్ల ధరావత్తు సొమ్ము వారు చెల్లించదలచిన సెక్యూరిటీ డిపాజిటులో నొక భాగము క్రింద నిల్వవుంచుకొనబడును.

6. కంట్రాక్టుకు సెక్యూరిటీ డిపాజిటు క్రింద రు 80000 (ముప్పై వేల రూపాయలు) యీ క్రింద వివరించిన ప్రకారం చెల్లించవలెను.

(i) రు 10000 ఒకే మొత్తములో, టెండరు అంగీకరింపబడినట్లు తెలుపబడిన 10 దినములలోగా చెల్లించవలెను.

(ii) మిగతా రు. 20000 లన్నూ, బిల్లులమొత్తంలో 10% వంతున మినహాయించుకొని భర్తీచేయబడును.

7. అంగీకరింపబడిన టెండరరు, పనిని 8-12-59 తేదీనుండి ప్రారంభింపవలసియుండును. ఇందుకుగాను నిర్ణయించిన ఫారములో ఒక అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. టెండరు అంగీకరింపబడినట్లు తెలుపబడిన రెండు నెలలలోగా ఇన్‌కంటాక్సు చెల్లించిన సర్టిఫికెట్టు దాఖలుచేసికొనవలెను.

8. అంగీకరింపబడిన టెండరరు, యీ ముడిసరకును దినములోని ఏయే గంటలలో పైనా పరే, యెన్ని వాకలకైనా పరే, ట్రాఫిక్ మేనేజరు కోరిన ప్రకారము యెత్తుటకు తయారుగా వుండవలెను.

9. తక్కువ టెండరును అంగీకరించుటకుగాని, ఏ ఒక్క టెండరునైనా అంగీకరించుటకుగాని ప్రభుత్వం బాధ్యత వహింపదు మరియు అందుకు తగిన కారణములు తెలుపు పూచీయు వహింపదు.

10. టెండర్లు తమ రేట్లు, రూపాయలు, నయాపైసలలో తెలుపబడవలెను.

పోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు,
(ఇండియా ప్రెసిడెంటుకుగాను, వారి తరఫున) విశాఖపట్నం పోర్టు,
విశాఖపట్నం, తేదీ 9-10-1959

క్రీడారంగం

సింగిల్స్ ఫైనల్‌లో కాప్స్ విజయం

పశ్చిమ భారతబాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్

బొంబాయి, అక్టోబరు 14: పశ్చిమభారత బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్‌ఫైనల్‌లో నేటిరాత్రి డెన్మార్క్ ప్రతినిధి ఎర్లాండ్ కాప్స్ రెండు గేమ్స్‌లో తాయిలాండు ఛాంపియన్ సి. వత్తనసీన్‌ను ఓడించారు.

రెండవ గేమ్ పూర్తి కాకుండా వే అలపటయూలంగా వత్తనసీన్ పోటీనుంచి విరమించు కొన్నాడు. అప్పటిస్కోరు 15-13, 12-3.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో లిమ్ పేవాన్ (మలయా), శ్రీమతి ముంతాజ్ లోబ్యాలా (భారత్) 15-12, 8-15, 15-4 స్కోరుతో ఇ. కాప్స్ (డెన్మార్క్), శ్రీమతి ప్రేమ్‌ప్రగర్ (భారత్)లను ఓడించారు.

జూనియర్ బాలుర డబుల్స్ ఫైనల్‌లో ఎ. పైదా, ఎ. రూయా 15-12 15-12 స్కోర్లుతో ఆర్. జే విడ్, హెచ్. జె. పంపత్‌లను ఓడించారు.

నెదర్లాండ్సుపై భారత హాకీజట్టు గెలుపు

మ్యూనిక్, అక్టోబరు 14: ఇక్కడ సాగుతున్న అంతర్జాతీయ హాకీ ఉత్సవంలో నేడు భారతజట్టు 3-0 గోల్సుతో నెదర్లాండ్సును ఓడించిన. ప్రదర్శనలో భారతీయులు రెండు గోల్సు చేశారు.

రెండవ పోటీలో పశ్చిమ జర్మనీ జట్టు 3-1 గోల్సుతో బ్రిటన్‌ను ఓడించినది. డెన్మార్క్, స్విట్జర్లాండు జట్లకు జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయపక్షాలవారు చెరొక గోలు చేశారు.

భారతజట్టు వారు అన్ని విధాలా ఎదిరిపక్షంకన్న గొప్పగా ఆడినారు. డచ్చి గోల్ కీపర్ డీ డాయిలర్ విశేషమైన సామర్థ్యం ప్రదర్శించారు. లేకపోతే భారతీయులు ఇంకా చాలా గోల్సు చేసి ఉండేవారు.

భారతీయ ఫార్వర్డ్సులో ముఖ్యంగా లెఫ్ట్ ఇన్ ఉద్ధామ్‌సింగ్, రైట్ ఇన్ జస్వంత్‌సింగ్ చాలా బాగా ఆడినారు.

భారతజట్టు తరపున మొదట లెఫ్ట్ బాక్ పృథ్వీపాల్ సింగ్ 'పెనాల్టీ కార్నర్' ఆధారంగా గోలు చేశారు. తరువాతి సెంటర్ ఫార్వర్డ్ హరిపాల్, ద్వితీయార్థంలో రైట్ అవుటు ఫార్వర్డ్ చెరొక గోలు చేశారు.

జపాన్ ఫుట్‌బాల్ జట్టు పర్యటన

కలకత్తా, అక్టోబరు 14: జపాన్. భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ళు ఒండొరుల దేశాలలో పర్యటించడానికి తాత్కాలికంగా ఏర్పాట్లు జరిగినవి. ఈ ఏర్పాట్ల ననుసరించి భారత జట్టు 1960 లో జపాన్‌లో పర్యటిస్తుంది. అదే ఏడాది జపాన్ జట్టుకూడా భారతదేశంలో పర్యటిస్తుందని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పంకజ్ గుప్తా నేడు ఇక్కడ పల్లడికి చెప్పారు.

భారతదేశంలో పర్యటించిన యువాటా (జపాన్) ఉక్కు సంస్థ ఫుట్‌బాల్ జట్టు గౌరవార్థం సమాఖ్య నేడు విందు చేసినది.

రాజీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

నాగాంగ్ (అస్సాం), అక్టోబరు15: నాగాంగ్ స్పోర్టింగ్ మైదానంలో నేటినుంచి జరిగే జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎనిమిది జట్లు పాల్గొంటవి. అవి అస్సాం, బెంగాల్, బొంబాయి, బీహార్, ఉత్తర ప్రదేశ్ కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జట్లు, సర్వీసెస్ జట్టు.

ఈ ఎనిమిది జట్లను రెండువర్గాలుగా విభజించారు. మొదటి వర్గంలో బెంగాల్, ఆంధ్రప్రదేశ్ బీహార్, ఉత్తరప్రదేశ్ ఉన్నవి.

రెండవవర్గంలో సర్వీసెస్, అస్సాం, కేరళ, బొంబాయి ఉన్నవి.

క్వార్టర్ ఫైనల్ రౌండుపోటీలు లీగ్ పద్ధతిపైన, సెమిఫైనల్స్ నాకౌట్ పద్ధతి పైన జరుగుతవి.

లక్ష్మీపురం హత్యా ముద్దాయిల విడుదల

ఖమ్మంమెట్టు, అక్టోబరు 12: మధిర తాలూకా లక్ష్మీపురం గ్రామంలో 'తిరిపి' అనే ఒక స్త్రీ హత్యానేరంలో నిందితులుగా అరెస్టు చేసిన వెంపటి యల్లిగాడు, తడికమళ్ళ కోటిగాడు, జంపటి నాగభూషణం, పెదపోలు పిచ్చమ్మ అనేవారు నిర్దోషులని ఖమ్మం సెషన్సు జడ్జి శ్రీ వై. వెంకటేశ్వరరావు తీర్పు చెప్పారు.

ఈహత్య 1959 మార్చి 30 తేదీ లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. నిందితులు నేరంచేసినట్టు ఋజువు కాలేదని తీర్పులో సెషన్సు జడ్జి వివరించారు. 1, 2 నిందితుల తరఫున శ్రీ ఎస్. విశ్వనాథం, 3, 4 నిందితుల తరఫున శ్రీ బి. రాధాకృష్ణ జాబితాలు. వ్య. మ.

పంచాయతీ ఎన్నికలు

అంజిమేడు

అంజిమేడుగ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు పి. మునయ్య, పి. రామిరెడ్డి, కె. అంకిరెడ్డి, కె. వెంకటరెడ్డి, కె. సుబ్బారెడ్డి, ఎమ్. శంకరరెడ్డి, ఎమ్. గురవయ్యగారలు ఎన్నికైనారు.

పాతపీరాపురం

పాతపీరాపురం గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు పాతి సుంటగురవారెడ్డి, పి. చినచెంగారెడ్డి, బి. పాల్లయ్య, ఆర్. కొండయ్య, కె. భీమారెడ్డి, ఎమ్. మునయ్యగారలు ఎన్నికైనారు.

పాపానాయుడుపేట

పాపానాయుడుపేట గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు వి. రాధాకృష్ణయ్య, షేక్ ఇమామ్ ఖాన్ భామినీ, బి. వి. శేషయ్య, పి. శ్రీనివాసులు, అక్కిపిట్టి మంగన్న, ఎమ్. పదాశివ మొదలి, వి. కె. పట్టూరు మొదలిగారలు ఎన్నికైనారు.

ముద్దిలేడు

ముద్దిలేడు గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు జి. చెంచురెడ్డి, బి. మునిరత్నం నాయుడు, ఎన్. శ్రీనివాసులు చెట్టి, ఎన్. సుబ్బయ్యచెట్టి, ఎన్. చిన్నవీరప్ప చెట్టి, డి. చిన్నవెంకటయ్య చెట్టి, ఎమ్. చిన్న సెంచలయ్యగారలు ఎన్నికైనారు.

పెద్దకన్నలి పంచాయతీ

పెద్దకన్నలి గ్రామపంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు కె. చిన్నరామిరెడ్డి, కె. మునిరెడ్డి, కె. రామిరెడ్డి, ఎన్. చోడయ్య, జి. సుబ్రహ్మణ్యం, టి. చిన్నవెంగారెడ్డి, పి. గురవరెడ్డిగారలు ఎన్నికైనారు.

పొయ్యగ్రామ పంచాయతీ

పొయ్యగ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు వి. లక్ష్మీపతి నాయుడు, జి. గంగయ్య (బోడయ్య), వి. వెంకట్రామనాయుడు, ఆర్. వెంకటప్ప, ఎన్. పాపిరెడ్డి, జి. జయరాజనాయుడు, ఆర్. వెంకటప్ప, తిమ్మయ్యనాయుడుగారలు ఎన్నికైనారు.

ఊరబ్బారు పంచాయతీ

ఊరబ్బారు గ్రామపంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు వి. డి. సుబ్బారావు రెడ్డి, వి. రాజారెడ్డి, ఎల్. రామిరెడ్డి, సి. రాగయ్య, పి. యాగయ్య, టి. కృష్ణయ్య మొదలి, పి. చేతయ్యగారలు ఎన్నికైనారు.

చిన్నసింగమల

చిన్నసింగమల గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు కె. వెంకటసుబ్బయ్యచెట్టి, వి. చిన్నలింగయ్యచెట్టి, ఇ. మునిరెడ్డి, ఇ. గురవారెడ్డి, కె. వెంకటసుబ్బయ్య చెట్టి, పి. మునియప్పనాయుడుగారలు ఎన్నికైనారు.

బసవయ్యపాలెం

బసవయ్యపాలెం గ్రామపంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు వి. టి. చెంగారెడ్డి, కె. వెంకటమని, జి. లక్ష్మయ్య, ఎ. కొండయ్య, ఎ. కాశిప్ప, టి. గురవారెడ్డిగారలు ఎన్నికైనారు.

సాంబయ్యపాలెం

శ్రీయుతులు డి. వెంకటరెడ్డి, డి. చెంగారెడ్డి, ఎస్. పాపిరెడ్డి, పి. రామమూర్తి, ఎ. రామానాయుడు, యన్. వల్లయ్య, డి. చెందులునాయుడుగారలు పంచాయతీ సభ్యులుగా ఎన్నికైనారు.

వెంట్రప్రగడ

గుడివాడతాలూకా వెంట్రప్రగడ పంచాయతీఅధ్యక్షుడుగా శ్రీ కోపరాజు సుబ్బారావు ఎన్నికైనారు. మహిళా ప్రతినిధిగా శ్రీమతి శాకమూరి బసవమ్మ ఎన్నికైనారు.

పుల్లూరు పంచాయతీ

శ్రీయుతులు వి. పి. పెద్దకాశిప్పరెడ్డి, పి. చిన్నగురవారెడ్డి, బి. సుబ్బయ్య పి. పల్లయ్య, ఎమ్. చెతయ్య, సి. పుల్లారెడ్డిగారలు పంచాయతీ సభ్యులుగా ఎన్నికైనారు.

నల్లజర్ల

రాయుడు గంగరాజు, మద్దు వెంకటరత్నం, పల్లూరి శేషగిరిరావు, శెట్టిపల్లి జగ్గయ్య, బలుసు లక్ష్మీపతి, మురళీపూడి రాఘవులు, గుండుగొల్లు సోమయ్య పరెడ్ల పెదధర్మయ్య గారలు.

పెడూరు

వాగారెడ్డి శేషారెడ్డి, మనుబోలు దశరథరామరెడ్డి, కొడూరు ఆదిపరెడ్డి, దేవుళ్ళ దశరథరామరెడ్డి, అలూరు సుందర రామిరెడ్డి, వేమూరుమణారెడ్డి, తిరుపతి రమణారెడ్డి గారలు,

కేశరపల్లి

వీరపనేని శ్రీరామమూర్తి అనే రాఘవరావు, పల్లి ఆదివారాయణ, చెరుకూరు కోటయ్య, జంపన అంకులు, గండికోట వెంకటస్వామి, మురీదు ఆంజయ్య, ఎలగపల్లి రాజారత్నం, బత్తుల పిద్దయ్య గారలు.

పమిడిముక్కల

అధ్యక్షులు: కోనేరు రామయ్య.
సభ్యులు: కడియాలకోటయ్య, అడ్డేపల్లి వెంకట రామారావు, కుంటా పూర్ణచంద్రరావు, గరికపర్తి కోళిహన్తి, బత్తుల నాగయ్య, కనిశెట్టి వీర్రాజు, సింహాద్రి వెంకటస్వామిగారలు.

జయంతి

ఇప్పల వెంకటరెడ్డి, గుడ్డేటి సరసింహారెడ్డి, నిక్కి బాల వెంకయ్య, పడిగెల సరవయ్య, కొజా సత్యనారాయణ, కీలం చిన పిచ్చిరెడ్డి, గూడూరు రామిరెడ్డి, తూరపాక ప్రకాశంగారలు.

చెరుకుమిల్లి

పి. వేణుగోపాలరాజు, ఎ-లి-జి. వెంకట కృష్ణంరాజు, డి. గోపాలకృష్ణంరాజు, పి. సుందరరావు, యం. సత్యనారాయణరాజు, సి. హెచ్. వి. సుబ్బరాజు, కె. శ్రీ ఆంజనేయులు, కె. రత్నంగారలు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, అక్టోబరు 14:

డిసెంబరు వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	82.16
ముగింపు ధర	82.17

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 15:

బండి రేటు	రు. 207 8 0
బంగారం రేటు	రు. 128 14-0
పసరక	రు. 78 12-0

మార్కెట్ ధరలు:

హైదరాబాదు

హైదరాబాదు, అక్టోబరు 15: (శ్రీ కొమ్మాలాల నీలకుమ్యులు ప్రస్, ఉస్మాన్ కంజ్, హైదరాబాదు.)

1 వన్నపట్యం	74.00/80.00
2 కరీంపట్యం	61.00/64.00
3 అమ్మకట్యం	67.50/68.00
4 14 వంకాయ పట్యం	67.50/68.00
11 తెల్లజొన్నలు	53.00/54.00
12 దపాలిజొన్నలు	46.50/48
16 పుట్టజొన్నలు	39.00/40
14 పసుపు	120/125
16 ఎర్రకందులు	48/54.50
17 శెనలు	53.12/55.50
18 మినుములు	54.00/56.37
20 కందులు	46.00/46.50
22 బెల్లము	65.00/92
23 మిర్చి	250/300
24 చింతపండు	140/200
25 ఉల్లిగడ్డ	22.42/2.75
26 గోధుమలు	95/110
27 ఎర్రగోధుమలు	70/75
28 మక్క గోధుమలు	80/82
29 పసుపులు	53/57.75
30 నువ్వులు	95/110.00
31 ఇలాతిపలుపు చిన్నది సంచి	13 64/65
32 ఇలాతిపలుకు పెద్దది పల్లా	1-3 102
33 ఆముదాలు	37/42
35 నూపె 12 శేర్లు	17.12/17.38
36 పెద్దకందిపప్పు	88/90.00
37 చిన్నకందిపప్పు	80/88
38 సెనపప్పు	73/75
39 పెసరపప్పు	72/75
40 శనగపప్పు	56/57
41 పరిశనగపప్పు	65/81.50
42 లంకపప్పు	57/61
43 సెనియాలు	152.75/157.50
44 ఇలాతికాయ	52/55.75

బంగారు మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు15: శ్రీ పమిడ్రాల రాఘవులు గారి బంద్యయ్య, వండి బంగారంవర్తకులు, సిద్దియాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	135-00
2. ఆశోకచీపులు	136-25
3. పవరసు	80.00
4. వండి 100తులాలు	208-00
5. చిల్లర తులం	2.06

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, అక్టోబరు 15:

పవరసు (చిల్లరనగ)	రు. 80-0-0
ఎస్. ఎం. తులం	135-10-0
నూపా బంగారం	రు. 128-4-0
వండిదిమ్మలురేటు (100తు)	209-8-0
వండి చిల్లరధర (తులం)	2-3-0

ఆముదం

500 పౌ॥ తిరువత్తూరు రు.

వేరుశనగ నూనె

(500 పౌనుల బాయిల 1 కి)
మద్రాసు గిడ్డంగిపద్దు చిల్లర
ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. రేటు రూ.

వేరుశనగపప్పు

(581 పౌనుల బాయిల-1-కి)
(ఎండకొలపు వేరుశనగపంటల)

సుపీరియర్	రు. 205-208
పెద్దది	200-201

కొబ్బరినూనె

(37 పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 48.00
ఆరోస	రూ 41.00
రాజా	రూ 41.00

తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విషయం అది శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజురోజుకూ క్షీణత మృత్యువు సమీపానికి తీసుకువస్తుంటుంది. లోపలి శరీరంలో కాని, మానసికంగా క్రమపడడానికి అయ్యవక్త, నడుం నొప్పి దృష్టి మాంద్యం శోకలవల్ల తిమ్మిరి, పాదాలలో ఇలహీనత మొదలైన బాధలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్తరోత్తరా అమితదాహం, ఆకలి వేయడం గొంతు ఎండుకుపోవుట, తురుపు కాళ్లలో నల్లపడం, బరువు తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్లవాతం కళ్లమీద బి పి పెరుగుదలు. రాదవుండు కదిలేకొద్దీ తీవ్రవ్యాధులకు గురికావలసివస్తుంది. "వీనస్ దారం" బిళ్లలు వాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువువాత పడకుండా తప్పించుకొన్నారు. "వీనస్ దారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం (ప్రకారం శాస్త్రీయంగా. అత్యధైన మూలికలతోను, పనస్పతులు పాలు మూలతోను స్వాభావికమైన ఔషధములతో తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదట పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుండి అమిత దాహం తగ్గి కరచుగా మూత్రవిసర్జన చేయడం విరిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు పగటికిపైగా వ్యవధి చేకూరినట్లనిపించును. "వీనస్ దారం" ఖరీదు రు. 5 మాత్రమే. విరిపాయమైనది. తీసుకొనండి సుఖపడండి. ప్రత్యేక కతిన పథ్యాలుకానీ, లంఘనాలు చేయవలసిన అవసరంకానీ వుండదు. రోగులు పుష్టి పొందుటకై బలవర్ధకరమైన విశిష్ట సదార్థములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాలు కల సారపత్రం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్ పోస్టేజి వుచితం. దొరకుచోటు.

వీనస్ రీసర్చి లేబరేటరీ, (A. P.)
పో. బా. నెం. 587, కలకత్తా

ఆకాశవాణి

శనివారం, అక్టోబరు 17

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమవివరణ 6.40 భక్తిరంజని 7 తె.వా. 7-15 ఎస్. పి. ఆర్. విఠల్ రావు (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 చిన్నపిల్లల కార్యక్రమము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 జి. శ్రీహరి బృందం: భక్తిగీతాలు 1-50 తె. వా. 2 వయొలిన్ 2-10 ఉ. వా. 2-20 చిన్నపిల్లల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 3 వాతావరణసూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7 తె. వా. 7-15 ఘజల్ 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 విజ్ఞానశాస్త్ర సమితి (హిందీ) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 సమాకార్యక్రమం (ప్రసంగం) 8-15 డాగర్ సోదరులు 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 విరామసంగీతం 8-45 సుగమ సంగీత 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిలభారతి సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

6-30 ఎ పలె 9 ప్రసార సమాప్తి.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ పలె 2-10 వయొలిన్ 2-20 ఎ పలె. 3 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ పలె 6-15 గ్రామ. కార్య 7 తె. వా. 7-15 గ్రామ. కార్య. 7-30 ఎ పలె 7-40 జి. శ్రీహరి బృందం: భక్తిగీతాలు 7-50 ఎ పలె 9-15 హార్వల్లరి (విజయవాడనుండి రిలే) 9-30 ఎ పలె 11 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని: 7 తె. వా. 7-15 ఎస్. పి. ఆర్. విఠల్ రావు 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1 వనితావాణి 1-30 లలిత సంగీత 1-50 తె. వా. 2 చిన్నపిల్లలకు 2-30 బొమ్మరిల్లు 3 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హిందీ సాహిత్య పరిచయం (ప్రసంగము) 7-40 ఫిల్మ్ సంగీతం 8 ఎస్. పి. ఆర్. విఠల్ రావు 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 సుగమ్ సంగీత్ 9 ఆం. వా. 9-15 హార్వల్లరి 9-30 అఖిలభారతి సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7 తుదిప్రార్థనలు 7-10 కార్యక్రమవివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 కె. ఎల్. రంగనాయకి 7-45 రేడియో వార్తాస్రవంతి (తమిళము) 8 మధురగీతం.

మ॥ 1 పిల్లలకు (ఆం.) 1-30 గానసుధ 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా. 2-10 గోటు వాద్యం 2-30 సంగీత గోష్ఠి 3 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎమ్. కణ్ణన్ 6-5 ప్రాంతీయ శెయ్‌దిగల్ 6-15 గ్రామ సంస్థల కార్యక్రమము (తమిళము) 7-15 తె. వా. 7-30 కోమాటిల్ జానకి 8 చిట్టిబాబు: వీణ 8 30 (ఢిల్లీ నుంచి రిలే) 8-40 వాద్య సంగీతం 8-45 వాద్యగోష్ఠి 9 సంగీతమాల 9-15 లలితసంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ పలె 7 తె. వా. 7-15 సంస్కృత కార్యక్రమము 7-30 ఎ పలె 8 ఆం. వా. రాలు.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 1 కదంబం 1-30 ఆం. వా. 1-40 గాత్రసంగీతం 1-50 తె. వా. 2 లలితసంగీతం 2-10 పిల్లల కార్యక్రమం (తమిళం).

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-5 ఎ పలె 6-15 ఆర్. వెంటరామన్ 5: వయొలిన్ 5 7 తె. వా. 7-15 సంగీతమాల 7-30 నాటిక (తమిళము) 8-30 జాలగుడి డి. హోలాన్యం 9 ఆం. వా. 9-15 మద్రాసు రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు (ప్రసంగం) 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి.

పొన్నూరు పంచాయతీ ఎన్నికలు

సక్రమంకాదని దావా

పొన్నూరు, అక్టో 12: పొన్నూరు పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక జరగకుండా ఎందుకని నిలిపివేయరాదో త్వరగా సంజ

పరిపక్వమైన మరియు పరిపక్వభరితమైన నృత్యములు - కోలాహలభరితమైన సంగీతము కలిగి ప్రదర్శనము.



రాజకమల్

నవరంగ్

డైరెక్షన్: వి. శాంతారాం * రంగుల చిత్రం

తారాగణము :— సంధ్య & మహిపాల్

సంగీతం :— సి. రామచంద్ర; అర్టు :— కనూ దేశాయ్

విజయవంతమైన 3 వారం మద్రాసు.

మిడ్‌లాండు (ఎరి కండిషన్‌డ్) ప్రభాత్ (హైదరాబాద్)	బ్రాడ్వే (పనోరామిక్ వైడ్ స్క్రీన్) పారడైస్ (సికిందరాబాద్)

2 వ వారం

కర్.... బెంగుళూరు | రాజకుమారి .... విజయవాడ | ప్రభ .... మైసూరు

తేదీ 15-10-59 నుండి లీలామహల్ .... విశాఖపట్నం

ఇతర ముఖ్య కేంద్రాలలో కూడా త్వరలో నే విడుదల అగును.

డిస్ట్రిబ్యూటర్లు: అలంకార చిత్ర, ప్రైవేట్ లిమిటెడు., బెంగుళూరు & సికిందరాబాద్.

సబ్ - డిస్ట్రిబ్యూటర్సు :- విజయ పిక్చర్స్, విజయవాడ & గుంటకల్లు.

ఒకటికాదు

17 రకాల సువాసనలు

సుగంధముతో మోహింపజేయు లావణ్యమునకు!

పరిమళ పూరితమైన 17 పెంట్లుతో తయారు చేయబడిన పామాలివ్ టాల్కమ్ డీలక్స్ పౌడర్ యొక్క విరజిమ్ము సువాసన, మీ సౌందర్యమును ఇనుమడింపజేసి ఒక ప్రత్యేకమైన శోభను చేకూర్చును....

గుంటలు-తరలదే వల్లగా హాయిగావుంటుంది!



పామాలివ్

టాల్కమ్ డీలక్స్

విజంగా మేలైన టాల్కమ్ కుటుంబానికంతటికి - పొట్టకి, ఆరోగ్యానికి.... మరియు విడ్డతనగూడా!



అతి త్వరగా 'స్టార్ట్' అగుటకు ఎల్లప్పుడూ సిద్ధం

మీరు "సెల్ఫ్‌స్టార్టర్"ను యెన్నిమార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యెల్లప్పుడు బరువు లాగుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యొక్కవ కాలం ఉపయోగించేట్లుగా అధిక కాలము మన్నగల ప్రత్యేక మైక్రోఫోరస్ ప్లాస్టిక్ పోర్సిక్ సెపరేటర్లు, త్వరగా అరగని సిలికా 95 అలాయ్ ప్లేట్లు కలిసి తయారైంది.

ఇంకా విశేషమేమంటే— కొగుటకు వీలుగాని, ఆఘాతాల తట్టుకోగల బలమైన రబ్బరు కంటెయినరుగలదు.

అడిగి తీసికోండి

సిల్వర్ ఎక్సైడ్

మీకతవి అగినా ఇది పాగిపోతూంటుంది.

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. EBSC-35

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంట్లు: జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2. బ్రాంచీలు : కోయంబత్తూరు, బెంగుళూరు, సికిందరాబాదు.



ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తిరుమలలో ఏడుకొండలవాడి దర్శనంకోసం వెడుతున్నారు. వెనకాల 'హుండీ' ప్రక్కన ధర్మదాయాల కమిషనర్ శ్రీ పైడి సత్యయ్య, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ అన్నారావు వున్నారు.

8 జిల్లాలలో 13½ లక్షల ఎకరాల్లో పంట నాశనం

పశ్చిమబెంగాల్‌లో వరద బీభత్సం: రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

కలకత్తా, అక్టోబరు 14: పశ్చిమబెంగాల్‌లో ఇటీవల వరద దెబ్బకు గురిఅయిన ఎదిమిది జిల్లాలలోను 13 లక్షల 38 వేల ఎకరాల పంటభూమి జలమయమైపోయిందని రాష్ట్ర సచివాలయానికి ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి నేడు తెలియవచ్చింది.

ఈ వరదల మూలంగా 944 వేల ఎకరాల్లోని అమన్‌పంట దెబ్బతిని 472 వేల టన్నుల బియ్యం నష్టమై పోయాయని ఈ వార్తలు పేర్కొన్నవి.

కొన్ని ప్రాంతాలు ఇంకా అగమ్యంగానే ఉన్నాయనీ, ఖచ్చితంగా ఎంత నష్టం సంభవించిందీ ఇంకా మదింపు వేయవలసి ఉన్నదనీ, 24 పరగణాల జిల్లాలోని ఉత్తర భాగాలలో హాలుసు లోజలపాటు పర్యటించి వచ్చిన రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ తిరుణ్ కాంతి ఘోష్ చెప్పారు.

బియ్యంఉత్పత్తిలో 6 లక్షల టన్నుల దాకా నష్టం సంభవించవచ్చునని భయపడుతున్నామన్నారు.

జనము పంటకు సంభవించిన నష్టం అంతిలెక్కలోదికాదని వీరు తెలిపారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో మురుగునీటి కాలువల నిర్మాణమే ఇప్పుడు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య. వరి పొలాలను, లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను కాపాడాలంటే ఈ మురుగు కాలువల వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది.

ఇంకోపంట వేయటంలో రైతులకు తోడ్పడే నిమిత్తం 20 వేల మణుగుల కాయధాన్యాల విత్తనాలు, మరో 20 వేల మణుగుల గోధుమలు పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని ఇదివరకే అభ్యర్థించింది. వరి విత్తనాలు రాష్ట్రప్రభుత్వపద్ద తగినంత నిలవ ఉందని శ్రీ ఘోష్ తెలియజేశారు.

వరద బాధితులకు రాష్ట్రప్రభుత్వ సహాయం

కలకత్తా, అక్టో 14: పశ్చిమ బెంగాల్‌లోని ఎనిమిది జిల్లాలలోను ఈ వరదల మూలంగా కష్టనష్టాలకు లోనైన వారి సహాయార్థం ఈ నెల 12 వ తేదివరకు రాష్ట్రప్రభుత్వం దాదాపుగా 81 లక్షలు ఖర్చుపెట్టిందని అధికారులు నేడిక్కడ ప్రకటించారు. ఈ సహాయం ధనరూపంలోను వస్తురూపంలోను జరిగింది.

సుమారు రు 480 వేల విలువగల పశుగ్రాసముగూడా ఈ జిల్లాలకు రవాణా అయింది

అక్టోబరు 8 లగాయతూ విమానాల ద్వారా ఆహార ధాన్యాల సరఫరా జరుగుతూనే ఉంది.

కలకత్తాలోని అమెరికా ప్రతినిధి, సమాచారశాఖ సిబ్బంది, రాష్ట్ర వరద బాధితుల సహాయనిధికి రు 1200 నగదు, కొన్ని వస్త్రాలు నేడు విరాళం ఇచ్చారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం సెనేట్

తిరుపతి, అక్టోబరు 14: శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం సెనేట్‌కు ఈ కింది 12 మందీ ఎన్నికైనారు:

(1) శ్రీ జి. ఎస్. మూర్తి, కర్నూలు; (2) శ్రీ ఎమ్. బలరామరెడ్డి తిరుపతి (3) శ్రీ సి. ఎస్. రామయ్యశెట్టి, తిరుపతి; (4) శ్రీ ఎస్. రామచంద్ర నాయుడు, తిరుపతి; (5) శ్రీ పి. సంజీవయ్య, అనంతపురం; (6) సయ్యదీ పకీర్ పాషా ఖాద్రి, కర్నూలు; (7) శ్రీ టి. దేవరాజులు, తిరుమల (తిరుపతి దేవస్థానం సెక్రటరీ) (8) శ్రీ కె. వి. నరసింహమూర్తి, తిరుపతి; (9) శ్రీ కె. సుబ్బరామయ్య, చిత్తూరు; (10) శ్రీ ఎస్. ఎమ్. పరశురామగుప్తుల్, కాళహస్తి; (11) శ్రీ కె. వి. రాజగోపాల్ అయ్యంగార్, చిత్తూరు; (12) శ్రీ ఎమ్. సింగరాచారి, చిత్తూరు. సెనేట్ పునర్నిర్మాణం జరిగే తేదీ నుంచి వీరు సెనేట్ సభ్యులవుతారు.

చిత్తూరు పురపాలక సంఘం

నాలుగు ఎన్నికల దావాలు

చిత్తూరు, అక్టోబరు 13: కిందటి నెలలో జరిగిన పురపాలక సంఘం ఎన్నికలలో 10, 11, 12, 13 వార్డులనుంచి పోటీ చేసి ఓడిపోయిన శ్రీయుతులు ఎమ్. గోవిందుస్వామి, ఎమ్. ఎ. బాలసుబ్రహ్మణ్యం, కె. గోవిందుస్వామి, భూపతి గారలు చిత్తూరు సబ్ కోర్టులో ఎన్నికల దరఖాస్తులు పెటారు. ఈ వార్డులనుంచి గెలిచిన అభ్యర్థులు ఎన్నికల నియమాలకు విరుద్ధంగా వ్యవహరించారనుకనుక ఆ ఎన్నిక సక్రమమైనది కాదని దరఖాస్తులలో వివరించారు. (స్వ. వి.)

పురపాలకసంఘాల అధ్యక్షుల ఎన్నికలు

భీమవరం

భీమవరం, అక్టోబరు 14: భీమవరం పురపాలక సంఘానికి కొత్తగా ఎన్నికైన సభ్యుల సమావేశం సబ్ కలెక్టరు శ్రీ మురళీధరరావు అధ్యక్షతన ఇవాళ్ళ జరిగింది. అధ్యక్షుడి పదవికి శ్రీయుతులు నాచు వెంకట్రామయ్య, పురిసేటి నాగభూషణం గారలిద్దరూ పోటీ చేయగా చెరి పదకొండు వోట్లూ వచ్చినవి. అకస్మాత్తుగా సబ్ కలెక్టరు లాటరీ వేశారు. శాసనసభ్యుడు శ్రీ నాచు వెంకట్రామయ్య పేరు వచ్చినందున వారు అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటితమైనది.

భీమవరం పురపాలక సంఘం ఏర్పడినప్పటి నుంచీ శ్రీ వెంకట్రామయ్య సభ్యుడుగా ఎన్నికవుతూనే ఉన్నారు. అధ్యక్షుడుగా వారు ఎన్నిక కావడం ఇది రెండవసారి. (స్వ. వి.)

బందరు

బందరు, అక్టోబరు 14: బందరు పురపాలక సంఘానికి కొత్తగా ఎన్నికైన 22 సభ్యులచేత రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఆర్. రామానుజయ్య ఇవాళ్ళ ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తరువాత అధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సన్నాల గోపాలరావు పేరును శ్రీ విన్నకోట వెంకటస్వామి ప్రతిపాదించగా శ్రీ కోళ్లి పట్టి నరసింహారావు బలపరిచారు. శ్రీ భిట్రాజు వాగేశ్వరరావు పేరును శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి బలపరిచారు. శ్రీ గోపాలరావుకు 26 వోట్లు వచ్చినవి. శ్రీ వాగేశ్వరరావుకు 4 వోట్లు వచ్చినవి.

శ్రీ గోపాలరావు బందరు పురపాలక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన పురపాలక సంఘ కాంగ్రెసు పార్టీ సమావేశం నిన్న సాయంకాలం జరిగింది. పురపాలక సంఘ అధ్యక్ష పదవికి శ్రీయుతులు కోళ్ళపట్టి నరసింహారావు, విన్నకోట వెంకటస్వామి, గోపాలరావు గారలు పోటీచేశారు. శ్రీ గోపాలరావు ఎక్కువ వోట్లు వచ్చినందున అధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా వారు ఎన్నికైనట్లు నిర్ణయించారు. తదనుగుణంగా నేటి పురపాలక సంఘ సమావేశంలో అధ్యక్షుని ఎన్నిక జరిగింది. (స్వ. వి.)

పెద్దాపురం

శ్రీ ముప్పన రామారావు ఎన్నిక

పెద్దాపురం, అక్టోబరు 14: పెద్దాపురం పురపాలక సంఘం అధ్యక్షుడుగా శ్రీ ముప్పన రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్ష పదవికి శ్రీ రామారావు పేరును పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిరువంగళాచారి ప్రతిపాదించారు. శ్రీ భీమరాజు బలపరిచారు. నేడు జరిగిన ఈ ఎన్నిక సమావేశానికి డెప్యూటీ కలెక్టరు శ్రీ భూషణం అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

నరసారావుపేట

రాజా వి. ఆర్. కె. కొండలరావు బహద్దూర్ ఎన్నిక

నరసరావుపేట, అక్టోబరు 14: రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎమ్. పి. లూకా అధ్యక్షతన నేడు జరిగిన కొత్త పురపాలక సంఘం సమావేశంలో అధ్యక్షుడుగా ప్రజాస్వామ్య పక్షాల అభ్యర్థి రాజా వి. ఆర్. కె. కొండలరావు బహద్దూర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారిని కాంగ్రెసు సభ్యులు బలపరిచారు. వారి పేరును అధ్యక్ష పదవికి శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా శ్రీ పి. రాధాకృష్ణమూర్తి బలపరిచారు. మొత్తం 20 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు. (స్వ. వి.)

పొద్దుటూరు

పొద్దుటూరు, అక్టోబరు 14: పొద్దుటూరు పురపాలక సంఘం అధ్యక్షుడుగా స్వతంత్రఅభ్యర్థి శ్రీ పోమిశెట్టి చిన్న సుబ్బారాయుడు ఎన్నికైనారు. వారి అభ్యర్థిత్వాన్ని పురజన సంఘం సభ్యులు బలపరిచారు. మొత్తం 24గురు సభ్యులు సమావేశానికివచ్చారు. అధ్యక్షుడి పదవికి శ్రీ పోమిశెట్టి చిన్న సుబ్బారాయుడు పేరును శ్రీ జాటూరు వేమయ్య ప్రతిపాదించారు. శ్రీ జె. సి. వీరారెడ్డి బలపరిచారు. శ్రీ ఆవం సంజీవరెడ్డి పేరును శ్రీ పరాల సుబ్బారెడ్డిగారు ప్రతిపాదించగా శ్రీయుతులు సుబ్బారాయుడికి 13 వోట్లూ శ్రీ ఆవం సంజీవరెడ్డికి 10 వోట్లూ వచ్చినవి. స్వతంత్ర అభ్యర్థులంతా శ్రీ ఆవం సంజీవరెడ్డిని బలపరిచారు. కొత్త అధ్యక్షుణ్ణి శ్రీ పి. యర్రమునిరెడ్డి, వేమయ్యగారలు అభినందించారు. సముచిత రీతిన శ్రీ పోమిశెట్టి చిన్న సుబ్బాయుడు కృతజ్ఞతలు చెప్పారు. (స్వ. వి.)

ఒంగోలులో తిరిగి రెండుసార్లు భూకంపం

ఒంగోలు, అక్టోబరు 14: రాత్రి 11—8 మధ్య రెండుసార్లు తిరిగి భూమి కంపించింది. అయితే ఎక్కడా నష్టం సంభవించిన వార్తలేవీరాలేదు. ఇంతకు ముందు సంభవించిన భూకంపంవలన భయాందోళనలకు గురియైన ప్రజలకు నిన్న సాయంత్రం 5 గంటలకు, రాత్రి కూడా తిరిగి భూమి పైనగా కంపిస్తుందన్న పుకార్లు వినడంతో మరింతభయపడిపోయారు. ముఖ్యంగా ఆడవాళ్లు, పిల్లలు, రాత్రి సరిగా నిద్రపోలేదు. చాలామంది జనం ఆరుబయట పడుకున్నారు.

తాలూకాలోని అనేక గ్రామాలలో కూడా భూమి కంపించిన వార్తలందాయి. (స్వ. వి.)

చెరుకుపల్లిలో భూకంపం

చెరుకుపల్లి, అక్టోబరు 12: రాత్రి సుమారు 1—2 గంటల మధ్య మూడు సార్లు పెద్దగాను, ఒకసారి సెన్సుదిగాను భూమి కంపించింది.

1938 సంక్రాంతివాడు ఇదేవిధంగా భూకంపం సంభవించింది. (స్వ. వి.)

గుడ్లూరులో

నెల్లూరుజిల్లా, కందుకూరుతాలూకా గుడ్లూరు గ్రామ పరిసర ప్రాంతములలో 12 తేది రాత్రి సుమారు 1 గంటకు భూమి రెండుసార్లు కొద్ది సెకండ్ల తేడాతో కంపించినది. ఇండ్లకు పేసిన రేకులు, తలుపులుగూడ బాగా కదలినవి ప్రజలు భయపడినా అపాయము ఏమీ జరుగలేదని శ్రీ కె. శాస్త్రిరావు తెలుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య

హైదరాబాద్, అక్టో 14: ఇటీవల జరిగిన వార్షిక సమావేశంలో పార్లమెంటు సభ్యుడు డాక్టరు రాజ్ బహదూర్ గౌడ్‌ను మరల ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కె. జె. దీక్షిత్, పాటర్వన్‌లను ఉపాధ్యక్షులుగానూ, శ్రీ డి. పి. మిత్రాను ప్రధాన కార్యదర్శిగనూ ఎన్నుకున్నారు. శ్రీయుతులు వై. సీతారామయ్య, జి. శ్రీరంగారావు సంయుక్త కార్యదర్శులుగా, శ్రీ ఎ. యస్. మూర్తి కోశాధికారిగా కూడా ఎన్నికైనారు.

క్రొత్తది!

పామాలివ్ కోకోనట్ ఆయిల్ షాంపూ

పొడుగైన శిరోజములకు ఆదర్శమైనది!



పామాలివ్ కోకోనట్ ఆయిల్ షాంపూ శ్రేష్ఠమైన కొబ్బరి నూనెతో ప్రసిద్ధిచెందిన పామాలివ్ షాంపూ పద్ధతిలో తయారు చేయబడినది. దానియొక్క సమృద్ధియగు శ్రేష్ఠమైన నురుగు శిరోజములను... ఆశ్చర్యముగొలిపేట్టు మలినమును పోగొట్టి సువాసనతో కూడి, చక్కగా ఆరోగ్యవంతమై... మెత్తని పట్టువలెనుంచును!

PS.641





ఫ్యాన్‌ల తయారీలో కొత్త ప్రమాణాలు

ప్రతి ఒక్కడు కోరే అందం, బాగా పనిచేయగల్గడం, అన్ని పనులు మాత్రమేగాక సర్వవిధాలా ఉపయోగపడగల ఫ్యాన్ ఇదిగో! అనేక విధాల ఉత్తమోత్తమమైన ఓరియంట్ ఫ్యాన్ ఏళ్ల తరబడి అనుభవంతో వృద్ధిగాంచిన సాంకేతిక విజ్ఞాన పరిశోధనల కృషి ఫలితంగా విద్దుష్టంగా తయారుచేయబడింది.

బహు అందంగా వుండడమేగాక అదివరకన్నా పనిచేయడానికిగల కారణాలలో దానికివున్న ప్రజర్ వైకాస్ట్, రిజిడ్ రోటార్, పూర్తి వైకాస్ట్ కేసింగ్, సెంటర్‌లెస్ గ్రౌండ్ షాఫ్ట్, స్టోవ్ ఎనామెల్డ్ పెయింట్‌లు.

ఓరియంట్‌కు చెందిన అతి నిపుణులైన టెక్నీషియన్‌లు అధునాతనమైన డిజైన్‌లు తయారుచేయడంలో మాత్రమేగాక మంచి ఇంజనీరింగ్‌లో కూడా పొందిన అనుభవం కూడా తోడింది. దేశం మొత్తానికి ప్రస్తుతం గల అవసరాలకు తగినట్టు వసతుల తయారుచేశారు.

Orient FANS

ఓరియెంట్ ఫ్యాన్-ఆకారంలోను, పనిచేయడంలోను అగ్రశ్రేణికి చెందినది

ఓరియెంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

6, ఫోర్ టీ రోడ్, కలకత్తా-11

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు: హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్ కోంపగూడ గౌడ్, బెంగుళూరు-9.

కేరళ, మద్రాసు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్ లీకాట్స్ బిల్డింగ్, 26, ఎఱ్ఱబాలు చెట్టివీధి, మద్రాసు. తంతి : 'ORDIST'

RCA LIVING SOUND

పెళ్లిళ్లలో, విహారంగ నడంలో, మార్కెట్లలో మరియు కార్యాలయాలలో ఉపయోగమునకు అన్ని కాలములలో వారదగిన దివ్యమైన పబ్లిక్ ఎడ్రస్ సిస్టములు. హెచ్చు శబ్దము మరియు తక్కువ బ్యాటరీ ఖర్చు. ఆర్‌సిఏ అమెరికావారి అధునిక నిర్మాణ పద్ధతులమీద తయారైనవి.

* ఎసి/బ్యాటరీ ఆంప్లిఫైయర్లు (20-40 వాట్లుది)
* ఎసి ఆంప్లిఫైయర్లు (30-120 వాట్లుది)
* మైక్రోఫోన్లు (యు.ఎస్.ఎ. లో తయారైనవి)
* స్పీకరు యూనిట్లు (ఇంగ్లండులో తయారైనవి)
* వారే ప్రతివారు కొనగలిగే నరసమైన ధరలు



దాం తక్కువధరలో దొరకే ఐఎమ్‌టి -25209-29 వాట్లుం పీఏ అవుట్‌పుట్ ఇస్తుంది.

దక్షిణ ఇండియా డిస్ట్రిబ్యూటర్లు: జే. ఓ. ఫోర్ కంపెనీ జె. హౌస్, 18, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

ఫోన్ 5:70272 తంతి 'DEALHIND'

RCA-29 TB

విబ్బరంగాను దారుఢ్యంగాను పెరుగుటకు...

Glaxo

గ్లాక్సో దనపాలు లేవి వారి విద్యార్థులు సంపూర్ణ పాలం — ఆహారము.

వారివిద్యార్థులు శ్రేష్ఠమైన ప్రథమ మరియు ద్వితీయ ఆహారము — పాలెక్స్ — బలంగాను, ఆరోగ్యవంతంగాను పెరుగుటకు అవసరమైన కావలసిన పట్టి ప్రొటీన్, విటమిన్‌లు, ఖనిజ పదార్థములు గలిగియున్నట్టి ధాన్యపు ఆహారము, దనపాలు త్రాగు విద్యార్థులైనను, పోతపాలు త్రాగు విద్యార్థులైనను, నార్మల్ లేక బలహీనమైన మొదలు పాలతోపాటు పాలెక్స్ కావలెను.

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-18 మద్రాసు-2. మా నిధి

డిపోలు: త్రిచినాపల్లి . మదురై . విజయవాడ

గంటల పంచాంగం

విశ్వావసునామ సం॥ ఆశ్వయుజము॥ పూర్ణిమ 1959 సం॥ అక్టోబరు 16 శుక్రవారం శు॥ పూర్ణిమ 21-28 రేవతి 22-58 వర్జ్యం 9-59 ల 11-48 కు.

బు॥ ప్రతి అక్టోబరు 17 శనివారం శు॥ ప్రతి 28-16 అశ్విని రా 1-18 వర్జ్యం 20-55 ల 22-40 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేనివి యొకరించిన
నరివరి యుత్రియము తన సుపంబుక కగు జా
తీయతకు నవి నీయకుచిని
నరాయణుడు నరవరుల నతముల కెల్లన్
(మహాభారతము)

విశ్వావసునామ సం॥ ఆశ్వయుజము॥ పూర్ణిమ

శుక్రవారం

నిరాయుధీకరణం

అటు రష్యా, ఇటు అమెరికా, తదుపరి తక్కిన అన్ని దేశాలు నిరాయుధీకరణాన్ని వాంఛిస్తూనేవున్నాయి. అయితే ఇది ఎట్లా సాగాలన్న దే ప్రశ్నగావుంది. రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ సూచనలనుబట్టిఆలోచిస్తే, ఆయన ముందు నిరాయుధీకరణాన్నిగురించి ఏదో ఒక మాట అనుకుంటే, ఆతర్వాత అదుపు, పర్యవేక్షణలనుగురించి ఆలోచించుకోవచ్చునన్న అభిప్రాయంలో వున్నట్లు వ్యక్తం అవుతుంది. శ్రీ హెర్టర్, శ్రీ లాడ్జి ప్రతివాదాన్నిబట్టి చూస్తే, అమెరికావారు, వారి మిత్రులు, ముందు అదుపు పర్యవేక్షణలను గురించి ఏదోమాట అనుకుంటే, ఆతర్వాత నిరాయుధీకరణాన్ని గురించి చిప్పదంకుదరడం తేలికవుతుందనే భావంలో వున్నట్లు వ్యక్తం అవుతుంది. అంటే ఒకే ముఖ్యమైన అంశంలోతప్ప, ప్రతిపాదనలలోని అగ్రరాజ్యాల మధ్య అసలు నిరాయుధీకరణం విషయంలో పెద్ద వ్యత్యయం ఏమీలేదు.

జనీవాలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల నిల్వుదల సమాలోచనలలో అగ్రరాజ్య ప్రతినిధులు ఇదేరకమైన సామనస్య వైఖరిని అవలంబించి పనిచేశారు. కొంతకాలంపాటు ఈ అస్త్రపరీక్షలను ఆపాలని నిర్ణయించుకుని అట్లా తాము చేస్తున్నట్లు గూడా ప్రకటనలు చేసి వున్నారు. ఇదేవిధంగా నిరాయుధీకరణం విషయంలోగూడా అడుగుతనాలను ప్రారంభం చేసి, ఏదో ఒకవిధమైన ఏర్పాటుకు వీరు రాగల్గితే ప్రపంచం ఒక ఊర్పు తీసుకుంటుంది.

ఈ నిరాయుధీకరణనుగురించి సమాలోచనలు జరపడానికి సమితి నిరాయుధీకరణసంఘం ప్రశస్తమైన వేదిక కాగలదని అమెరికాప్రతినిధి శ్రీలాడ్జ్ సమితిలో ప్రకటించారు. ఇందుకు రష్యా అభ్యంతరం చెప్పవలసిన అవసరం మాకు ఎంతమాత్రం కన్పించడంలేదు. కాని ఇటువంటి విషయాలు మంది మాదకన్నా, ప్రత్యేకమైన దర్చలద్వారా అయితేనే సులభంగా తేలే అవకాశం వుంటుంది. పైగా, ఈరకం ఆలోచనలను రహస్యంగాను, తాపీగాను గూడా జరుపుకోవాలి. అందువల్ల ఈ సమాలోచనలు ఎట్లా జరగాలి అనే విషయంలో పట్టుదలలు చూపడం కంటే, అసలు సమాలోచనలను ప్రారంభం చేయడం, చేసి, సంధికి మార్గం ఏమన్నా వున్నదేమో ఆలోచించడం మంచిది.

పూర్వం సంగతి ఏమోగాని, ప్రస్తుతం మాత్రం యుద్ధం అన్నిటికీ అతీతమైన పరిత్యాజ్యం అవుతున్నది. ప్రపంచ జనభావం గూడా యుద్ధాలకు పూర్తిగా వ్యతిరేకంగా వున్నది. చరిత్ర ప్రారంభమైనదగ్గరనుంచి ఎన్నో యుద్ధాలు జరిగాయి గాని, వాటివల్ల ఒక్క సమస్యగూడా పరిష్కారంకాలేదు. ప్రపంచం శాంతిని, శాంతిద్వారా సౌభాగ్యాన్ని, సాధించాలని కోరుతున్నది. ప్రపంచప్రజల ఈ కోర్కెను, ఏరాజ్యం ఎంత పెద్దదైనాసరే గణించక తప్పదు. అందువల్ల గూడా నిరాయుధీకరణం అవశ్యం అవుతున్నది.

ఆయుధాల నిర్మాణంలో పోటీలు పడటంవల్ల, ఆయా పెద్ద రాజ్యాలలో ప్రజల జీవన ప్రమాణాలేగాక, బడుగుదేశాల అభివృద్ధి కార్యకలాపాలుగూడా దెబ్బతినిపోతున్నవి. అమెరికాలో రక్షణకోసం పెడుతున్న ఖర్చులవల్ల, ఇతర సదుద్దేశములు అనుకున్నంతగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకపోతున్నది. గత యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా సాధించిన అభివృద్ధి చాలా ప్రశస్తమైనదే అయినా, అది సాలుకు 2% కన్నా ఎక్కువగా సాగడం లేదని అమెరికన్ ఆర్థికశాస్త్రవేత్తలే ఆమోదిస్తున్నారు. ఈలోగా రష్యాసాలుకు 7-8 శాతం చొప్పున అభివృద్ధిని సాధించాలని చూస్తున్నది. 7 సంవత్సరాలలో అమెరికాను అతిక్రమించాలని గూడా రష్యా ఆలోచన చేస్తున్నది.

ఆయుధాలలోకన్నా, వస్తూత్పత్తివిషయంలో, అభివృద్ధివిషయంలోపోటీ ప్రధానమైంది. నిజంగా రష్యాఅంటున్నట్లుఅమెరికా గనుక వెనకబడితే, అప్పుడు ప్రజాస్వామ్య ధర్మం పూర్తిగా దెబ్బతిని పోతుంది. ఎన్ని ఆయుధాలను పెంచుకున్నా, అప్పుడు దానికి ప్రాణప్రతిష్ఠ చేయడం సాధ్యం కాకపోవచ్చు. కాబట్టి ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్న అమెరికా, ఈవిషయంలో ప్రమత్తంగా వుండటం ఎంతమాత్రం పనికి రాదు. అప్రమత్తం కావడం అంటే, ముందు ఆయుధధారణం కోసం అవుతున్న ఖర్చులను తగ్గించుకోవలసివుంటుంది. ఇట్లా గూడా నిరాయుధీకరణం అవసరం అవుతున్నది. ఈ సమాలోచనలు ఏమాత్రం ఫలించినా, బడుగుదేశాలకు ఎటువంటి సహాయం అవసరమైతే, అటువంటి సహాయాన్ని అగ్రరాజ్యాలు చేయవచ్చు. అది అందరికీ శాంతిని సౌఖ్యాన్ని తెస్తుంది.

ఇంజనీర్ భార్య హత్యానేరం

(1 వ పేజీ తరువాయి)

ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీ శే. వి. రాఘవయ్య, శ్రీ తురగా వాసుదేవరావు, ముద్దాయి తరఫున శ్రీ వి. రామయ్య వాదించారు.

నిన్నటి విచారణ

శ్రీ గజపతిరావునాయుడును సెకండ్ కోసు జ్యూడిషియల్ మేజస్ట్రేటు శ్రీ పి. యల్. సుబ్బయ్య కొన్ని ప్రశ్నలడిగారు.

ప్ర: ఆగస్టు 9 న మీరు మీ రెండవ కుమార్తెకు డబ్బు ఇవ్వనని మీ భార్యతో చెప్పారని, ఇదే విషయమై 10 వ తేదీ తెల్లవారు ఝామున మీ పేడమీద మీ పడకగదిలో మీ ఉభయులకు పోట్లాట జరిగిందని, మొదటి ప్రాసిక్యూషన్ సాక్షి చెప్పినది. ఈ సంగతి నిజమేనా?

స: అది పోట్లాట కాదు. ఏదో కుటుంబవ్యవహారం. నా రెండవకుమార్తె డబ్బు అడిగింది. నేను ఇవ్వలేదు. ఎందుకంటే ఇచ్చేస్థితిలో లేనుగనుక.

ప్ర: మీరు మీ భార్య కమలమ్మను భుజాలు పట్టుకుని గదిలోంచి హాలులోకి త్రోసివేస్తుండగా చూసినట్లు ప్రాసిక్యూషన్ సాక్షి చెప్పింది. మీరేమంటారు?

స: పైన చెప్పిన సంఘటనమూలంగా నేను బయటికి వెళ్ళిపోదామని ప్రయత్నించాను. ఆమె నన్ను వెళ్ళకుండన్నది. నేను వెళ్ళిపోయే ప్రయత్నంలో ఆమెను త్రోసివేయవలసి వచ్చింది.

కేంద్రసంఘంమీద మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తిరుగుబాటు

సరిహద్దువివాదంపైభారతప్రభుత్వవిధానాన్ని బలపరుస్తూ తీర్మానం

ఆంధ్ర కేరళ సంఘాలమద్దతు

బొంబాయి, అక్టోబరు 14: మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గంవారు, మెక్‌మాహాన్ రేఖ చైనా-భారత దేశాలమధ్య సహజమైన సరిహద్దుగా ఆమోదిస్తూ సంయుక్త మహారాష్ట్రసమితి పార్లమెంటరీబోర్డువారు గత వారంలో చేసిన తీర్మానాన్ని నేడు ధృవపరచారు.

సమితి పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, బోర్డు చేసిన తీర్మానం మీద చేసిన వివరణనుకూడా రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం ఆమోదించడం మాత్రమే కాక, ఈతీర్మానానికి చెప్పే అపార్థాలను విశ్వసించరాదనికూడా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రెండురోజుల చర్చ పిమ్మట మహారాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం చేసిన తీర్మానం నేడు పత్రికలకు విడుదల చేయబడింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ డాంగే, మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. జి. సర్దేశాయ్ సభ్యులుగావున్న సంయుక్త మహారాష్ట్ర సమితి పార్లమెంటరీబోర్డువారు కిందటి వారంలో 15 గంటల చర్చల అనంతరం చైనాతో సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి భారతప్రభుత్వం, భారత ప్రధాని చేస్తున్న ప్రయత్నాలను పూర్తిగా సమర్థిస్తున్నట్లు తీర్మానం చేసింది: మెక్‌మాహాన్ రేఖను చైనా - భారతదేశాల మధ్య సహజమైన సరిహద్దుగా గుర్తిస్తున్నటూ స్పష్టంచేసింది.

ఈ తీర్మానం జరిగిన వెంటనే సమితి పార్లమెంటరీ బోర్డులోని కమ్యూనిస్టు సభ్యులొకరు విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్మానంవల్ల మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీకి, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గానికి మధ్య వివాదం రావచ్చునన్నారు: మెక్‌మాహాన్ రేఖను తిరుగులేని సరిహద్దుగా చైనా గురించి తీరాలనే పరతును భారతప్రభుత్వం పెట్టరాదనే తీర్మానాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం కలకత్తా సమావేశంలో చేసివుండడమే దానికి కారణమన్నారు.

మరోవైపున మహారాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం చేసిన తీర్మానంలో కింది వివరణ జరిగిందికూడా:-

'అతీర్మానం సమితిలోఅన్నిపార్టీలు తమతమ దృక్పథాలతో ఆలోచించుకున్నప్పుడు సంతృప్తిని కలిగించకపోవచ్చు. కాని సమితి సమైక్యతను కాపాడడానికి, దేశసమైక్యతను, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంలో సమితిలోని వారందరూ ప్రభుత్వానికి అండగా కలరనేపూచీని యివ్వడానికి, మెక్‌మాహాన్ రేఖ మన దేశపు సరిహద్దు అనే ప్రాతిపదికమీద ఈ సరిహద్దు వివాదం శాంతియుతమైన సమాలోచనల ద్వారా పరిష్కారం కావడానికి ఈ తీర్మానం పునాది కాగలదు."

సంయుక్త మహారాష్ట్రం అవతరణ జరగనున్నందున సమితి సమైక్యతను కాపాడుకోవడం అవసరమనికూడా ఈ తీర్మానంలో హెచ్చరిక జరిగింది.

మొత్తంమీద మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, మెక్‌మాహాన్ రేఖను భారతదేశపు సహజ సరిహద్దుగా గుర్తించాలని తీర్మానించడంతో, భారత కమ్యూనిస్టుపార్టీలో జాతీయవాద శక్తులు ప్రముఖంగా ముందుకు వస్తున్నవనే భావం నెలకొనబడింది: మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల వైఖరిని ఆంధ్ర, కేరళ పార్టీలలోని కమ్యూనిస్టు కార్యకర్తలు బలపరచగలరనికూడా విశ్వసిస్తున్నారు.

సంజాయిషీకి కేంద్ర కమిటీ తాఖీదు

న్యూఢిల్లీ, అక్టోబరు 12: చైనా - భారతదేశాలకు మెక్‌మాహాన్ రేఖ సహజ సరిహద్దుగా ఉదాహరిస్తూ సంయుక్త మహారాష్ట్ర సమితి చేసిన తీర్మానాన్ని ఆ సమితిలో సభ్యులుగా వున్న మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు బలపరచడంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం లో ఆందోళన హెచ్చుగా వుంది. ఈతీర్మానం పూర్తిపాఠాన్ని, రాష్ట్ర పార్టీ సంజాయిషీలోపలా పంపించమని ఆదేశాలు పంపించారట.

పార్టీ కేంద్రకార్యాలయం ప్రతినిధి ఒకరు పేడిచ్చట మాట్లాడుతూ మెక్‌మాహాన్ రేఖను గురించి కలకత్తాలో కేంద్ర కార్యవర్గం చేసిన తీర్మానం వుండగా నే, దానికి విరుద్ధంగా సమితి చేసిన తీర్మానాన్ని కమ్యూనిస్టు ప్రతినిధులు బలపరచడంవల్ల ఆశ్చర్యాన్ని ప్రకటించారు. విదేశీ వ్యవహారాలలో పార్టీ విధానాల నిర్ణయాన్యాతి కేంద్ర కమిటీకి మాత్రమే కలదని, ఆ విధానాలను అమలు జరపడంమాత్రమే రాష్ట్ర కమిటీ కర్తవ్యంగావుందని వివరించారు.

సమితిచేసిన తీర్మానంలోని ధోరణి కూడా కటువుగా వుందని, సరిహద్దు సంఘర్షణలకు బాధ్యతను చైనామీదకు తోస్తున్ని సూచనలు ఈ తీర్మానంలో కలవనికూడా చెప్పారు.

శ్రీ గణదివే మాట్లాడుతూ "పార్టీ విధానాన్ని పునరుద్ఘాటన చేయడానికి అవసరమైన ప్రధానమైన మార్పు ఏదీ లేదు" అనిమాత్రం అన్నారు. అయితే కలకత్తా తీర్మానంమీద పార్టీ కేంద్ర కార్యవర్గంలో స్వల్పమైన అభిప్రాయ భేదాలు వున్నాయని, చివరకు ఏకగ్రీవంగా తీర్మానం జరిగిందని పార్టీ ప్రతినిధి మరొకరు చెప్పారు.

మహారాష్ట్ర కమిటీ మీద ఏదైనా దర్యాప్తు తీసుకుంటారా అన్న ప్రశ్నకు, సమస్య యావత్తు పరిశీలనలో కలదని, పూర్తివివరాలు పంపమని రాష్ట్రశాఖను కోరామని కూడా ఆపార్టీ ప్రతినిధి వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులలో కొందరు చేస్తున్న బహిరంగ ప్రకటనల వల్ల కూడా, చైనా సరిహద్దు వివాదంతో భారత కమ్యూనిస్టు పార్టీలో చీలికలు హెచ్చుతున్నవనే సూచనలు కన్పిస్తున్నాయి. కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఈ మధ్య ఏ బహిరంగసభలో ఉపన్యసిస్తూ సరిహద్దు వివాదసమస్యపై కమ్యూనిస్టు పార్టీ ప్రజలలో పలుకుబడిని కోల్పోతున్నదని, కేరళ ఎన్నికలకు అప్పుడే ఇదొక ప్రధాన దర్పణీయాంశమై పోయిందని కూడా అన్నారు.

నాయకుల సమావేశం

ఈ సమస్యలన్నింటిని సమగ్రంగా చర్చించడానికిగాను భారతి కమ్యూనిస్టు పార్టీ జాతీయసంఘం నవంబరు నెలారంభంలో మీరట్‌లో సమావేశం కానున్నది.

ఈలోగా భారత కమ్యూనిస్టులను ఎదుర్కొన్న చిక్కులను గురించి రష్యన్ కమ్యూనిస్టు నాయకులతో చర్చకుగాను పెకింగ్ నుంచి మాస్కోకు వెళ్ళిన శ్రీ అజయఘోష్ ఈ వారం చివరలో ఢిల్లీకి తిరిగి రాగలడని తెలుస్తున్నది. ఆయన మాస్కోలోను, పెకింగ్‌లోను జరిపివచ్చిన సమాలోచనలను సమీక్షించడానికిగాను వచ్చే వారంలో భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుల సమావేశం న్యూఢిల్లీలో జరగనున్నదట కూడా.

అప్పటికి పెకింగ్ వెళ్లిన భారత కమ్యూనిస్టు ప్రతినిధివర్గం సభ్యులు శ్రీ భూపేష్ గుప్త, శ్రీ నందూరి ప్రసాదరావు, శ్రీ రమేష్‌చంద్ర, శ్రీ ఎస్. వి. పరులేకర్ లు కూడా పెకింగ్ నుంచి న్యూఢిల్లీకి చేరగలరట.

27 మంది వరంగల్ కమ్యూనిస్టుల రాజీనామా

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, అక్టో 15: కమ్యూనిస్టుపార్టీ నుంచి 27 మంది రాజీనామా నిచ్చారని, వీరిలో శ్రీ మాచర్ల జగన్నాథంమినహా అంతా కాంగ్రెసు సభ్యత్వం ఇప్పించమని కోరారని శాసన సభ్యుడు శ్రీ హనుమాచారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ మధునూనవరావు, నిన్న విలేఖరులకు తెలిపారు.

శ్రీ మాచర్ల జగన్నాథం తమ రాజీనామాకు కారణం భారత-చైనా సరిహద్దు సమస్యపై కమ్యూనిస్టుపార్టీ తీర్మానంతో తాము ఏకీభవించలేకపోవటమేనన్నారు. పార్టీ సభ్యులందరూ శ్రీ నెహ్రూ అండనిలవాలని ఇదే నిజమైన దేశభక్తుల కర్తవ్యమని చెప్పారు. శ్రీ జగన్నాథం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు. తిమ్మాపురం పంచాయతీ సరపంచి

రాష్ట్రంలో స్వతంత్ర పార్టీ నిర్మాణం

2 లక్షలమంది సభ్యులను చేర్చ నిర్ణయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 15: ఆంధ్రప్రదేశ్‌లో రెండులక్షలమంది సభ్యులను చేర్చాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం నిన్న ఇక్కడ నిశ్చయించినది.

ఈ ఉద్యమం వెంటనే ప్రారంభం అవుతుంది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ వ్యవస్థాపక సంఘాన్ని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా త్వరలో నే ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రంలో శాసనసభా నియోజక వర్గాల స్థాయిలో సమావేశకర్తలను నియమిస్తారు.

వ్యవస్థాపక సంఘం శ్రీ రంగా సంప్రతించి జిల్లా సంఘాలను ఏర్పాటు చేస్తుంది.

ఇక్కడ జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారాపు 160 మంది పాల్గొన్నారు.

స్వతంత్ర పార్టీ గురించి ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన విమర్శను శ్రీ రంగా ఖండించారు. దేశంలో అభివృద్ధి నిరోధకమైన రాజకీయపక్షం ఏమైనా ఉన్నదంటే అది కాంగ్రెసుపార్టీయే నని, కమ్యూనిస్టులతో పోటీపడి ప్రజల స్వాతంత్ర్యాన్ని క్రమంగా హరించివేస్తున్నదని శ్రీ రంగా విమర్శించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో ప్రముఖులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, క్రియాశీలులు బొమ్మకంటి సత్యనారాయణరావు, ఎన్. వి. నాయుడు, జె. చంద్రమౌళి, కాచిన సుబ్బారావు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, డి దశరథరామయ్య, ఆంధ్ర స్వతంత్రపార్టీ సమావేశకర్త గొర్రపాటి వెంకటసుబ్బయ్య, గోతులచన్న.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావులలో ఒకరు ఎన్నికకావచ్చునని తెలుస్తున్నది.

శ్రీ రంగా గోదావరి వరద ప్రాంతాలలో పర్యటించడానికి నేటి ఉదయం కలకత్తా మెయిలులో ఇక్కడినుంచి వెళ్లారు.

బ్రిటిష్ మంత్రివర్గ పునర్నిర్మాణం

లండన్, అక్టోబరు 14: బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఈ వేళ మంత్రివర్గాన్ని పునర్నిర్మించారు. అణుయుగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవహారాలశాఖ కొత్తగా ఏర్పాటుచేశారు. ఈ పునర్నిర్మాణం ఫలితంగా మంత్రివర్గంలో సగంమందికిపైగా వారు నిర్వహించే శాఖలలో మార్పులు వచ్చినవి.

అందరు అనుకొంటూ ఉన్నట్లుగానే ముగ్గురు ప్రధానమైన మంత్రులు నిర్వహించే శాఖలలో మార్పులేదు. ఇక్కడుందుకూడా శ్రీ చెల్వీన్ లాయిడ్ విదేశాంగశాఖను, శ్రీ డెరెక్ హీత్‌కోట్ అమరీ ఆర్థికశాఖను, శ్రీ ఆర్. ఎ. బట్లర్ దేశాంగ వ్యవహారాలశాఖను నిర్వహిస్తారు.

కొత్తగా ఏర్పాటుచేసిన శాస్త్రీయ వ్యవహారాలశాఖ మంత్రిగా మాజీ కాన్సిల్ అధ్యక్షుడు వైకౌంట్ హెయిల్ షామ్ నియమితులైనారు. అణుశక్తికి, అదితరమైన శాస్త్రీయ వ్యవహారాలకు సంబంధించిన కృషికి ఆయన బాధ్యత వహిస్తారు.

ప్రధాని వైమానికశాఖను కూడా ఏర్పాటుచేశారు. ఈశాఖ చోదితాస్త్రాలకు, రాడార్‌కు, ఎలెక్ట్రానిక్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈశాఖ మంత్రిగా మాజీ రక్షణశాఖామంత్రి శ్రీ డంకన్ శాండీస్ నియమితులైనారు.

అయిదు సంవత్సరాల పాటు వసతిశాఖ మంత్రిగా వ్యవహరించిన శ్రీ అలెన్ లెన్నాక్స్ బోయిడ్ స్థానంలో మాజీ కార్మికశాఖ మంత్రి శ్రీ అయాన్ మెక్లియాడ్ నియుక్తులైనారు.

శ్రీ డంకన్ శాండీస్ స్థానంలో మాజీ వాణిజ్య పారిశ్రామికశాఖామంత్రి శ్రీ హెరాల్డ్ వాట్కిన్సన్ రక్షణశాఖ మంత్రిగా నియమితులైనారు.

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం

మద్రాస్, అక్టోబరు 15: — కొత్తపేట చావడి శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో 16 వ తేదీ నా ర్. 45 లకు పెంగలిపురం బ్రహ్మశ్రీ అనంతరామ దీక్షితార్ శ్రీ దేవి భాగవతం గురించి ప్రసంగిస్తారు.

తగు తనిఖీలతో ఆయుధాల తగ్గింపు

అమెరికా వైఖరి: లాడ్జ్ వివరణ

రష్యా చెప్పినట్లు ఒక్కపాళంగా సాయుధదళాలు తగ్గించడం ప్రమాదమని వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 14: పరిమితఘట్టాలలో నిరాయుధీకరణకు సోవియెట్ యూనియన్ సమ్మతించడంపట్ల అమెరికా చేసు హర్షం ప్రకటించింది. "ఉంటే అన్ని ఆయుధాలు, దళాలూ వుండాలి లేకపోతే ఏదీ వుండరాదు" అన్న సిద్ధాంతంమాత్రం ఆమోదార్హం కాదని హెచ్చరించింది.

భారత పాక్ సరిహద్దు చర్చలు

(1 వ పేజీ తరువాయి)

పొరుగుతనం పెరగగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

పాకిస్థాన్ దేశీయమంత్రి శ్రీ మైక్ గురి ఆగుగురు ప్రతినిధులతో నిన్న సాయంకాలం ఇక్కడకు వచ్చారు. విదేశాశాఖీయంవద్ద భారతి ప్రభుత్వం ఉక్కుశాఖామంత్రి, పాకిస్థాన్‌తో జరిగనున్న చర్చలలో భారతి ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్, పాకిస్థాన్‌లో భారతి ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్, కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ దేశాయ్, మరికొందరు మిలిటరీ అధికారులు వారికి స్వాగతం చెప్పారు. భారతి సైనికదళాల సైనికవందనం స్వీకరించిన పిమ్మట శ్రీ మైక్ రాష్ట్రపతి భవనానికి వెళ్లారు.

పత్రికావిలేకరులకు ఆయన అందజేసిన ప్రకటనలో, భారత-పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దు వివాదాలను, సంఘర్షణలను, సంఘటనలను నివారించడానికి ఉభయదేశాలమధ్య ఉన్నతి స్థాయి సమాలోచనలు జరగాలని నెహ్రూ - అయూబ్ ఖాన్‌లు సెప్టెంబరు 1 వ తేదీన చేసినిర్ణయం ప్రకారం తాను చర్చలకు వచ్చినట్లు చెప్పాడు.

"భారతదేశంతో వివాదాల పరిష్కారాన్ని చిత్తశుద్ధితో మేము కోరుతున్నాం. ఉభయులలోను సుహృద్భావం, దృఢసంకల్పంవుంటే, విభేదాలను సులభంగా పరిష్కరించుకోవచ్చునని మేము నమ్ముతున్నాం" అని కూడా అన్నాడు.

నెహ్రూకు సందేశం

లెఫ్టినెంట్ జనరల్ మైక్ కరాచీ నుంచి ఢిల్లీకి బయలుదేరడానికి ముందు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జనరల్ అయూబ్ ఖాన్‌నుంచి "స్నేహ, సుహృద్భావాలతో" కూడిన ఒక సందేశాన్ని భారత ప్రధాని శ్రీ నెహ్రూకు తాను తీసుకొని వెడుతున్నట్లుగా చెప్పారు.

అయూబ్ - నెహ్రూలమధ్య మరొక సమావేశానికి ఏర్పాటు చేయగలరా? అని ఒకవిలేకరి ప్రశ్నించగా, ఆసంగతి శ్రీ నెహ్రూ చెప్పాలని, ఆయన ఇవ్వగల సందేశాన్ని అయూబ్ ఖాన్‌కు అందజేయగలమని అన్నాడు.

ఢిల్లీ చర్చల ఫలితాలనుగురించి ఆశాభావంతో తాను వెడుతున్నట్లుగా చెప్పారు.

"ఈ సరిహద్దు సంఘటనలు స్వల్పమైనవి. నిరుపయోగమైనవి. వాటిని నివారించవచ్చు. ఉభయులలోను సుహృద్భావం వుంటే ఈ సమాలోచనలు ఫలప్రదం కాగలవు. ఇప్పుడు ఉభయదేశాల మధ్య కొత్త దృక్పథం, మిత్రభావం వుంది. ఆ దృక్పథంతోనే నేను ఢిల్లీ చర్చలకు వెడుతున్నాను" అని కూడా శ్రీ మైక్ అన్నాడు.

ఢిల్లీ చర్చలలో తూర్పు పాకిస్థాన్ బెంగాల్, అస్సాం సరిహద్దుల సమస్యలను ముఖ్యంగా చర్చించగలమని, పశ్చిమ పాకిస్థాన్‌లోకూడా సరిహద్దు సమస్యలు కలవని, అవి ఇప్పటి చర్చలలో చేరవని కూడా పాకిస్థాన్ దేశీయమంత్రి వివరించాడు. 'కొత్తవల నిరమణ' ఉత్తరువులు వెంటనే సరిహద్దులలో 'తుపాకులతో నిలబడినవారికి' అందజేయవలసిన నిధులు, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే జరగాలని సూచించాడు. కొత్తవల నిరమణకు అధికారులు ఉత్తరువులు జారీచేసినా, అవి సరిహద్దులలోకి చేరకుండా అలస్యం జరుగుతున్నదన్నారు. సరిహద్దు సమస్యలు మినహా ఇతర విషయాలు ధికారరీత్యా దర్పణకు రాకపోవచ్చునని కూడా చెప్పారు.

దుర్గాదాసు పదవీ విరమణ

హిందూస్తాన్ టైమ్సు చీఫ్ ఎడిటరు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: — హిందూస్తాన్ టైమ్స్ చీఫ్ ఎడిటరు, ప్రముఖ పత్రికా రచయిత అయిన శ్రీ దుర్గాదాసు నేడు ఉద్యోగ విరమణ గావించారు. సుమారు 40 ఏండ్లపాటు వీరు పత్రికారచనరంగంలో పనిచేశారు. నేటి పత్రికా సంపాదకీయం శ్రీ దుర్గాదాసు సంతకంతో వెలువడి పాఠకుల విడ్కోలు తీసుకుంటుంది.

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ సమితి సర్వప్రతినిధిసభలో సమస్త దేశాలు పాయుధదళాలకు స్వస్తి చెప్పాలని రష్యా చేసిన ప్రతిపాదనలపై సమాధానమిస్తూ "పెద్దచర్యలైనా చిన్నచర్యలైనా అవి వాస్తవమైనవని, నిర్వివాదనీయమైనవి అయినంతకొలదీ, ఇతర రాజ్యాలుకూడా అటువంటి చర్యలు తీసుకోనే పక్షంలోను వాటిని అనుసరించేందుకు మేమూ సమ్మతించగలము" అని అన్నారు.

శ్రీ క్రుశ్చేవ్ ప్రతిపాదనలను అమెరికా అధికారపూర్వకంగా సమాధాన మివ్వడం యిదే మొదటిసారి.

అన్ని రాజ్యాలు పూర్తిగా ఆయుధాలు విసర్జిస్తే అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడడానికి, ధర్మం రక్షించేందుకు ఏర్పాట్లు వుండవలసినదేనా అని ఆయన పేర్కొన్నారు.

అమెరికా ప్రభుత్వానికి ముఖ్యంగా క్రింది మూడుప్రశ్నలకు సమాధానం కావాలన్నారు.

(1) ప్రపంచ శాంతిభద్రతలు కాపాడేందుకు ఎవ్విధమైన అంతర్జాతీయ పోలీసువ్యవస్థ వుండాలి?

(2) అటువంటి దళాన్ని వినియోగించేందుకు ఏ అంతర్జాతీయ న్యాయసూత్రాలు పాటించాలి?

(3) పాయుధ దళాలను రద్దుచేసే దేశంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ఎటువంటిదళాలు వుండాలి?

అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు ఇంకా యిలా ప్రసంగించారు:

"ఈ విషయాలను పాక్షికంగా పరిశీలించగల సరియైనవ్యవస్థ ఐక్యరాజ్యసమితికి చెందినదే నిరాయుధీకరణ సంఘమే అయినప్పటికీ ఈ సమస్యలను ఎంతో నిర్మాణాత్మకంగా పరిశీలించదగునో నిరాయుధీకరణసంఘం సూచిస్తే అమెరికా సంతోషిస్తుంది.

"పూర్తి నిరాయుధీకరణ మార్గం సుదీర్ఘమైనది. గమ్యం చేరేదారిలో ప్రయాణించడం అమెరికాకు ఆనందదాయకం.

"పాయుధ దళాలను, ఆయుధాలను తగ్గించడంద్వారా అదా కాగల మొత్తాలను రోగులకు చికిత్స చేసేందుకు, క్షుద్బాధాపీడితుల ఆకలి తీర్చేందుకు, ప్రపంచం నుంచి దారిద్ర్యదేవతను పారద్రోలేందుకు వినియోగించడం మాకెంతో హర్షదాయకం."

"ఐక్యరాజ్య సమితి మనముందున్న ఆదరణన్యాయమైన మార్గాలను ప్రక్కకు నెట్టి ఉంటే అన్ని ఆయుధాలు ఉండాలి. కాకపోతే ఏదీ ఉండరాదు అనే సిద్ధాంతానికి ప్రణమిల్లరాదని నా విజ్ఞప్తి.

"పరిమిత చర్యలద్వారా నిరాయుధీకరణ స



"నానావతిపై హత్యారోపణ ఆధారరహితం"

ప్రాసిక్యూషన్ సాక్ష్యం నిర్వీర్యమై పోయిందని డిఫెన్స్ వకీలు వాదం

బొంబాయి, అక్టోబరు 14: ప్రేమ్ ఆహుజాను కాల్చిచంపినట్లు నానావతిలో ద్యోగి నానావతిపై చేసిన అభియోగ ఆధారరహితమైనదనీ సాక్ష్యం వల్ల తేలిపోయిందని నిందితునితరఫు న్యాయవాది నేడు సెషన్స్‌కోర్టులో వాదించారు. కాబట్టి నిందితుడు నిర్దోషి అని నిర్ణయించవలసిందిగా ఆయన జూరీని కోరారు. నిందితుని న్యాయవాది తమ వాదన ప్రారంభించటానికి ముందు ఒకపత్రిక తెలుగు ఫోటోగ్రాఫరుచేత సాక్ష్యం చెప్పించారు. ప్రాసిక్యూషన్ వారు మరి ఇద్దరు డిఫెన్సు సాక్షులను క్రాసుపరీక్ష చేశారు.

ఈ కేసులో మొత్తం 30 పైచిలుకు మంది సాక్షులు విచారించబడ్డారు.

నిందితుని న్యాయవాది శ్రీ కౌరల్ ఖండేల్ వాలా ఈ విధంగా వాదించారు: ఇది పరిస్థితుల ఆధారంపై పెట్టినట్ట వంటి కేసు. ప్రాసిక్యూషన్ వివరణలోగల 14 అసంగతమైన అంశాలను మీకు చూపుతాను. ప్రేమ్ ఆహుజాను కాల్చటంగానీ, చంపటంగానీ చూసిన వారెవరూ లేరు. ఆరోజున ఆహుజా గదిలో ఏమిజరిగిందీ చెప్పగలవాడు నిందితుడు ఒక్కడే. ఆయన బోను ఎక్కి ప్రాసిక్యూషన్ వారి క్రాసు పరీక్షకు నిలిచాడు. ఈ విచారణలో ఇది అత్యంతముఖ్యమయిన అంశం. ఆయన క్రాసుపరీక్షకు నిలబడవలసిన అగత్యంలేదు. ఒక్క ప్రకటనచేసి వూరుకోనే హక్కు ఆయనకువుంది. అయినా మీరు విషయాలు తెలుసుకొని, ఆయన నిజం చెప్పింది లేనిదీ నిర్ణయించేందుకు వీలుగా ఆయన బోనుఎక్కి క్రాసుపరీక్షకు నిలబడటం భాగ్యమని నేను భావించాను.

మా వాదం కమాండర్ నానావతి ఎట్టి నేరము చేయలేదనే. మానవుని దృష్టిలోగాని, భగవంతుని దృష్టిలోగాని ఈ దేశపు న్యాయచట్టం దృష్టిలోగానీ ఆయన ఎటువంటి నేరము చేయలేదు. పాపభీతినిగానీ, దాక్షిణ్యాన్నిగానీ నేను కోరటంలేదు. ఆపని అవసరం లేదు.

ఈ కేసుకు సంబంధించిన రికార్డులను బట్టే వాదాన్ని నిరూపించగలను. దనిపోయినవాని చెల్లెలు కుమారి ఆహుజా, సాకరులు అంజాని రాజా, దివాటీ నంబర్ ఇచ్చిన సాక్ష్యాన్ని తరచి చూస్తే, ఎటువంటి వాదనా ఆక్షేపణలేకుండా రికార్డులను బట్టే ప్రాసిక్యూషన్ చెప్పినకథ అబద్ధమని తేలిపోయిందని నేను గట్టిగా చెప్పగలను.

న్యాయ సిద్ధాంతాలు

నరహత్య, అంటే కేవలం మనిషిని చంపటమన్నది, నేరం కాదనేది న్యాయశాస్త్రంలో ఒక ప్రధాన సిద్ధాంతం. నేరానికి ముఖ్యమయినది 'వుద్దేశం.' సాధారణంగా మృతికి కారణం కాగలిగినంత దెబ్బ కొట్టాలన్న వుద్దేశం వుండాలి. అటువంటి వుద్దేశం వున్నట్లు, అనుమానానికి ఆస్కారం లేకుండా, ఋజువు కాకపోతే అది నేరం కాజాలదు.

సాక్ష్యధారాలను క్రమక్రంగా పరిశీలించినమీదట, ఒక విషయం ఋజువు అయినట్లుగానీ, ఋజువు అయినట్లు ఎందటానికి తగిన పరిస్థితులు వున్నట్లుగానీ జూరర్లు భావించదగిలిగినప్పుడే, న్యాయశాస్త్రరీత్యా ఆ విషయం ఋజువైనట్లు చెప్పటానికి వీలవుతుంది. ఈ కేసులో సాక్ష్యం వల్ల ప్రాసిక్యూషన్ వారి హత్యారోపణ 'తుత్తునియ' లైపోయిందని ధైర్యంగా చెప్పగలను.

న్యాయశాస్త్రంలో మరొక విషయమేమిటంటే, ఒక విషయం సంపూర్ణంగా ఋజువు కావటంగానీ, ఋజువు కాకపోవటంగానీ జరగకపోతే దానిని అసలు 'ఋజువు' అని అనటానికే వీలులేదు. అటువంటప్పుడు జూరర్లకు ఏమి తోచినప్పటికీ వారు నిందితుడు నిర్దోషి అనే నిర్ణయించాలి.

ఈ కేసు పరిస్థితులు ఆధారంగా పెట్టబడినదని చెప్పివున్నాను. ఇటువంటి కేసుల విషయంలో వూహ, లేక అనుమానం న్యాయశాస్త్రవిహితమైన 'ఋజువు' గా చెలామణి అయే ప్రమాదం ఎప్పుడూ వుంటుందని సుప్రీంకోర్టు ఒక తీర్పులో హెచ్చరించి వుంది. పరిస్థితులు ఒక నిర్ణయానికి రావటానికి తగినట్టివిగా వుండాలి. హత్యాం నిందితుడు దోషి అనటానికి అనుగుణంగా వుండటమేకాక, అతడు అమాయకుడు అనటానికి ఆస్కారమివ్వటం వుండాలి. ఈ కేసులో పరిస్థితులు నిందితుడు అమాయకుడు అనటానికి ఆస్కారమివ్వటంలేదని ఎవరైనా అనగలరా? పెనుగులాట జరిగిందనీ, ప్రమాదం సంభవించిందనీ మా వాదం. ఈ విషయం ఋజువు అయినట్లు మీరు ఎంచకపోయినా మా వాదా, ప్రాసిక్యూషన్ వారు చెప్పేది ఋజువు కాకపోతే, నిందితుడు నిర్దోషి అని నిర్ణయించటం మీవిధి.

ఆయుధం ప్రతికక్షి చేతుల్లో పడకుండా నిరోధించే హక్కు ప్రతివారికీ వుంది. అప్పుడు జరిగే పెనుగులాటలో ప్రమాదం తలెత్తితే అది నేరం కాదు, దౌర్భాగ్యం.

న్యాయమూర్తి: మీరు ఆత్మరక్షణ వాదం తీసుకుంటే తప్ప, లేకపోతే, ఈవిషయం అప్రస్తుతమవుతుంది.

న్యాయవాది: అయితే నేను ఇక్కడ సమస్య నేను తీసుకోలేకపోతే వాడికి దక్కి వాడు నన్ను కాల్చివేస్తాడు. నా స్థానంగా ఈ సంఘటన ప్రమాదవశాత్తూ జరిగింది.

ఈ విషయమై నిందితుడు చెప్పింది నిజమనీ, ప్రాసిక్యూషన్ చెప్పింది అబద్ధమనీ ఋజువు చేసేందుకు నిపుణుల సాక్ష్యం వుంది. ఇక్కడ నేరాన్ని ఋజువుచేయవలసిన ప్రాథమిక విధిలో ప్రాసిక్యూషన్ విఫలమైనట్లు నేను చూపించుతాను.

చంపే ఉద్దేశం లేదు

ఈ కేసులో నిందితునికి నిహితుని చంపే వుద్దేశంలేదనీ, ఆయుధంకోసం పెనుగులాట జరిగిందనీ మీకు చూపించుతాను. పరిస్థితులపై ఆధారపడిన కేసులో ముందుగా ఒకభావం ఏర్పరుచుకోవటమంతి ప్రమాదకరమైనది మరొకటి వుండదు. అంజనీ రాప్పా సంగతి చూడండి. అతను ఆహుజాగదిలో ఏమి జరిగిందో చూడకుండానే మేడమీది నుంచి కిందికి పరుగెత్తి చౌకీదారుతో తమ యజమాని హత్య చేయబడ్డాడని చెప్పాడు.

వైవాహిక విషయాలు

ఇది వైవాహిక విషయాలకు సంబంధించిన కేసు కాకపోయి నప్పటికీ ఇందులో అందుకు సంబంధించిన సాక్ష్యం కొంతివచ్చింది. చనిపోయిన వాడు పెళ్ళి చేసుకోన్నాడా లేదా అన్నది అంతా ముఖ్యమయినది కానప్పటికీ, అతని నడవడినిగురించి తెలుసుకోవటానికి ఆ ప్రశ్న ముఖ్యమయినదే. అతని చెల్లెలు సాక్ష్యమిస్తూ అతనికి పెళ్ళి కాలేదన్నది. తిరువాతి వచ్చిన సాక్ష్యం ఆమె మాటను ఎంతవరకూ నమ్మవచ్చునో తెలుసుకోవటానికి ఉపకరించింది.

నానావతి దంపతులు కొన్ని సంవత్సరాలబాటు సుఖంగా సంసారం చేశారు. దరిమిలాను భర్తకు తెలియకుండా భార్య మరొకనితో (ప్రేమ్ ఆహుజాతో) సంబంధం పెట్టుకొంది. అతడు మర్యాదస్థులు ప్రవర్తించకూడని విధంగా ప్రవరించాడు. ఆమె తప్పు చేసింది. తన న్యాయమోహాన్ని గురించి మీముందు వున్నదివున్నట్లుగా చెప్పింది. అతడు తనపబ్బం గడుపుకొన్న తర్వాతి పర్యవసానాన్ని ప్రయత్నపలిసిపని, అంటే పెళ్ళిచేసుకోవటం, చేయలేదని ఆమె చెప్పింది. ఆవిడ చెప్పిన ఆధారకథ, ఆవిడ పుత్రికల ద్వారా కూడా నిజమని తేలింది. నిజానికి ఇవన్నీ సాక్షు అనవసరం. అయితే ఆవిడచేతి ఇదంతా చెప్పించటంలో వుద్దేశం ఏమిటంటే ప్రేమ్ ఆహుజాకు సిల్వియాను పెళ్ళాడే వుద్దేశంలేదనీ, అడపిల్లలతో క్రీడించటమే అతని వుద్దేశమనీ చూపించటమే. ఇటువంటి పరిస్థితులలో ఆత్మగౌరవంగల భారతీయుడు ఏమిచేస్తాడూ? ఆహుజా దగ్గరకువెళ్ళి అబ్బాయి నీవు పెళ్ళిచేసుకోంటావా లేదా అని అడుగుతాడు. కమాండర్ నానావతి చేసింది సరిగ్గా అదే. ఆయన ఆహుజావద్దకు వెళ్ళాడు. అతను ఏమి జవాబు చెప్పాడు? పరిచయపరాని మాటలు అన్నాడు.

కమాండర్ నానావతి చాలా మెచ్చుకోదగిన పనిచేశాడు. పిరికిపంద కాని వ్యక్తి ఎవరైనా సరే, తనకోసం తీసివేయాలనితో సంగతి తేల్చుకోవాలనే తలుస్తాడు. ఆయన తనమనోగత భావాలను మాటుపరుచుకో ప్రయత్నించలేదు. తన భార్యాబిడ్డల విషయంలో అతను ఏమిచేయబోతున్నాడో తెలుసుకోదలిచాడు. అంతేకాగు. ఆహుజాను మరిచిపోయేగుకు సిల్వియాకు మరొక అవకాశం కూడా ఇచ్చాడు. ఆవిడ ఆ అవకాశాన్ని వినియోగించుకోన్నట్లయితే ఈ ఘోరమైన దుర్ఘటన నివారితమై వుండేది.

నానావతికి రెండేమూర్రాలు వున్నాయి. అతడు కోపధారివాడైతే ఆహుజా దగ్గరకు వెళ్ళి బాగా బాదివిడిచిపెట్టేవాడు. నిదానస్తుడూ, పెద్దమనిషీఅయినట్లయితే వెళ్ళి అతని వుద్దేశమేమిటో కనుగొనేవాడు. నానావతి పెద్దమనిషీ. అంగుకు తగినపనే చేశాడు. ఆహుజా పెళ్ళి చేసుకోవటానికి నిరాకరించినట్లయితే నాలుగు తిందామని అనుకొన్నట్లు ఆయనేమో ముందు చెప్పాడుకదా? పెద్ద వుద్యోగి ఇంకొకవిధంగా ఎట్లా ప్రవర్తించగలడు?

నానావతి సాక్ష్యాన్ని బట్టి నా వుద్దేశం ఏమిటంటే, ఆహుజా సిల్వియానుగురించి అవిధంగా మాట్లాడిన మీదట నానావతి ఆహుజాను అతన్ని బాగా బాదివుంటాడు. ఆత్మగౌరవం గలవారెవరైనా సరే ఆ పరిస్థితిలో అ పనేచేస్తారు.

నిందితుని నడవడికి ఈ కేసులో చాలా ప్రాధాన్యంవుంది. ఎందుచేతంటే ఎన్నడూ నీదంగా ప్రవర్తించని, దుష్ప్రవర్తనకు పాల్పడని వ్యక్తి వెళ్ళి ఆహుజాను నిలువునా కాల్చివేసాడని ఆరోపించారు. ప్రాసిక్యూషన్ వారు ప్రారంభంలో నానావతి తనను తాను కాల్చుకోదలిచినట్లు భార్యకు చెప్పాడని ఒప్పుకొన్నారు. అంటే ఏమన్నమాటా? ఆహుజా ఇంటికి వెళ్ళినప్పుడు ఆయనకు అతన్ని కాల్చివేయాలనే వుద్దేశంలేదు.

అసలు ముఖ్యమయిన విషయం ఒకటివుంది. నానావతి ఆహుజా ఆఫీసుకు వెళ్ళాడు. అతను ఆఫీసులో వున్నదీలేనిది కనుక్కోవటానికి వెళ్ళేప్పుడు రివాల్వరీను కారులో పెట్టబోయాడు. ఆహుజాను కాల్చివేయదలచుకుంటే అట్లా ఎందుకు చేస్తాడు. కాల్చివేయటానికి ఆఫీసుఅయితే నేమి, ఇల్లుఅయితే నేమి? అందుచేత నానావతికి ఆహుజాను చంపాలని ఎప్పుడూ వుద్దేశించివుండదు. అది (ఆహుజా మరణించటం, ప్రమాదవశాత్తూ జరిగింది. అదొక దౌర్భాగ్యం.

శ్రీ ఖండేల్ వాలా వాదన ఇంకా పూర్తికాలేదు.

బెల్జియన్ కాంగోలో అనేక ఆఫ్రికన్ల వధ

వివిధ జాతుల మధ్య అంతః కలహాలు: స్త్రీల నాయకత్వం

లియొపాల్డ్‌విల్లి (బెల్జియన్ కాంగో) అక్టోబరు 15: కాంగోలోని కేంద్రరాష్ట్రమైన కసాయ్‌లో వివిధ తెగలమధ్య మళ్ళీ చెలరేగిన దౌర్జన్యాలను అణచివేసే నిమిత్తం నేడు సైన్యాలను తరలించారు. ఆ ప్రాంతంలోని ఎదిరి గ్రామాలపై జరుగుతున్న దాడులలో ఆఫ్రికన్ మహిళలు తమ పురుషులకు నాయకత్వం వహించి పోరాటం సాగిస్తున్నారు. ఈ కలహాలలో అనేకమంది ఆఫ్రికన్లు మరణించినట్లు తెలిసింది.

అక్కడి పరిస్థితి గంట గంటకూ విషమించి పోతున్నదనీ, రాష్ట్ర రాజధాని నగరమైన లులువాబర్గ్‌లోని శ్వేతజాతి ప్రజలు ఈ పరిణామాలను ఎంతో ఆందోళనతో గమనిస్తున్నారనీ బెల్జియన్ వార్తాసంస్థ ప్రకటించింది.

కాంగో నదీతీరపు పట్టణమైన మటాడీలో గత రాత్రి చెలరేగిన అల్లర్లను పురస్కరించుకొని అధికారులు సైనికదళాన్ని అక్కడికి పంపారు. ఈ గందరగోళంలో 8 గురు ఆఫ్రికన్లు మరణించారు. 30 మంది పైచిలుకు గాయపడ్డారు. ఈ తెగల పట్నంలో పోలీసు దళాలు గస్తీ తిరుగుతున్న సమయంలో లులువా, బలుబా తెగలమధ్య ఈకుమ్ములాట చెలరేగినట్లు నేటి వార్తలు పేర్కొన్నవి.

మాటాడీ నేడు ప్రశాంతంగా నే ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే దాదాపు 700 మైళ్ళలో అట్టుడుకు అనేక పూరిగుడిసెలు ఇంకా మండుతూనే ఉన్నాయి.

ఈ ప్రాంతంలో క్రిందటి రాత్రి, లులువాలు బలుబాలపై దాడిచేయగా అనేక మంది ఆఫ్రికన్లు హతులైనారు. వీరిలో ఒక వ్యక్తి సైన్యాల చేతుల్లో మరణించాడు. ఈ ఉభయ తెగలమధ్య ఆజన్మ శత్రుత్వం ఉంది.

లోపల్లోపల కాగుతున్న ఈ వుద్దేశరము, క్రిందటి వారం, ఈ ఉభయ తెగలమధ్య జరిగిన ఫుట్ బాల్ పోటీలో భగ్నమయింది. లులువా స్త్రీలు, యుద్ధనినాదాలు చేస్తూ తమ పురుషులకు నాయకత్వం వహించి బలుబా గ్రామాలపై పడ్డారు.

గతరాత్రి మాటాడీవద్ద చెలరేగిన ఈ కల్లోలంలో ముగ్గురు బెల్జియం ఉద్యోగులతో సహా పలువురు గాయపడ్డారనీ, మతిఉన్మాదంలో ఆఫ్రికన్లనుంచుకొంటి పోలీసులపై దాడిచేయటంతో అల్లర్లు ప్రారంభమైనాయనీ ఈ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ దాడిలో ఇద్దరు యూరోపియన్ పోలీసు అధికారులు. జిల్లా అధికారి గాయపడటంతోనే ఆఫ్రికన్ పోలీసులు కాల్పులు ప్రారంభించారు.

ఒరిస్సాలో వరదలు, తుఫాను బీభత్సం

దాదాపు 100 మంది మృతి

కటక్, అక్టోబరు 14: వరదలకు, సెప్టెంబరు 30 న చేదిన తుఫాను తాకిడికి గురిఅయిన ఒరిస్సా సముద్ర తీరప్రాంతాల్లో ముఖ్యంగా బాలాసోర్ జిల్లాలో పొలాల్లో ఇంతివరకు 76 శవాలు కనుపించినవని ఒరిస్సా సంఘరాజ్యశాఖమంత్రి శ్రీ నీలమణి రౌతాయ్ ఈరోజు ప్రకటించారు.

తుఫాను వరదలతాకిడికి గురిఅయిన వారికి సహాయంచేయమని ఆయన విజ్ఞప్తి చేశారు.

తుఫాను సమయంలో సముద్ర ఉప్పొంగి అయిదుమైళ్లదూరం తీరప్రాంతాన్నిముంచి ఎత్తినదని, ఇళ్ళు మనుషులు పశువులు కొట్టుకొనిపోవడం జరిగినదని శ్రీ రౌతాయ్ అన్నారు, "దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయివుంటారు. ఇంతవరకు పొలాలలో 76 శవాలు కనుపించినవి. ఇంకా చాలాశవాలు సముద్రంలోనికి కొట్టుకొనిపోయివుండవచ్చు. పశునష్టం ఎంతసంభవించినది ఇంకా అంచనా వేయలేదు. అయితే వేలకొలది పశువులు నష్టమై ఉండవచ్చు. వేలాది నిర్మాణాలైనాగు. 50 వేల ఎకరాల భూమిలో పంట పూర్తిగా నష్టమైనది. మరి 50 వేల ఎకరాల పంటభూమికు దెబ్బతగిలినది" అని ఆయన వివరించారు.

ట్రేడ్ మార్కులకు, డిజైనులకు, పేటెంట్లకు కాపీరైట్లకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వివరములు ఉచితంగా పంపెదము. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి: L. R. Swami, Royapettah, Madras-14

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17

దీపావళికి ప్రత్యేక క్రొత్త వస్త్రాలు.
ESTD. 1914 PHONE 4907
FULL LATEST DESIGNS IN ALL SILKS & GENTS MATERIAL
N.N. N.NARSIMLU
SILK & HANDLOOM CLOTH MERCHANT
SULTAN BAZAR, HYDERABAD-A.P.
నీలకంఠం సర్సిములు
సిల్కుమరియు హ్యాండ్‌లూం, క్లాత్ మర్చంట్స్
సుల్తాన్ బజారు, హైదరాబాదు.ఆం.ప్ర.

ఏజెంట్లు కావలెను
కాశ్మీరు అందు అంగవస్త్రములకు విరామ సమయములో పనిచేయగల యేజెంట్లు కావలెను. సాంపిల్సు, వివరములు ఉచితము: Western Textiles, Ludhiana (18)

కుటీరపరిశ్రమలపై క్రొత్త పుస్తకం
వివిధ లాభసాటి పరిశ్రమల పూర్తి వివరములు అందుకు అవసరమైనముడిసరుకులు యంత్ర పరికరాలు లభించే ప్రదేశములు తెలుపబడి యున్నవి. వెల రు. 6, పోస్టేజి రు. 1. Cottage Industry (A.P.F. 48) P. B. 1262, Delhi.

మెక్లీన్ బ్రాండ్
ఇండిజెషన్ పౌడర
మీకు చాలాకాలంవరకూ అజీర్తిలేకుండా నివారణ కలుగుతుంది
ఏందుచేతనగా!
కొవ్వు, పాలు, కడుపులో అధిక వాయువు...ఇవన్నీ కడుపులో హైపర్ - ఎసిడిటి అనే అత్యధికవాయువు చేరడమన్న కారణము, సామాన్యంగా కడుపులో అత్యధిక వాయువు చేరకుండా నివారించుటకు, కాని మీ కడుపులో అత్యధిక వాయువు చేరకుండా నివారించాలంటే, ఇప్పుడు, మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్ తీసుకుంటేచాలు పోగొట్టుకున్నది. దీనిలో ఆహారపైన కొత్త పొడర పదార్థము మిశ్రమముగలదు. కడుపు నొప్పిని నివారించి మెక్లీన్స్ కార్బొనేట్స్, కారకోలేని కడుపులో అత్యధికవాయువు చేరకుండా నిరోధించే అల్యూమినియం హైడ్రాక్సైడ్. అందువలన ఇది చాలాకాలం వరకూ అజీర్తి లేకుండా నివారించుచున్నది. దీనిలో మూత్రగోళ శత్రోక్త పిత్తరసము మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్‌ను కడుపులో కాలుష్యాలను అత్యధికమగు విరక్తి (వర పౌడరు) గా చేసినది. నేడే దీని కొనండి — అజీర్తి మరియు గుండెలో పైభాగాలో పొడుచుకుపోవుట.

ఈ సామాన్య తోడవేసి చూడండి!
మీకు అజీర్తిగా వరపడుతుంటే, ఒక పొడుగు ఇండిజెషన్ పౌడర్ వేసుకోండి. వరకం — కడుపు నొప్పి నివారణ (మెక్లీన్స్ కార్బొనేట్స్ గుణం) వరకం నొప్పిరాదు! (అల్యూమినియం హైడ్రాక్సైడ్ గుణం) మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్‌నందు ఆహారపు పూడిక కడుపులో అత్యధిక వాయువును వరకం-చేరకుండా గుణమంతగా నిరోధించవలసిన మీకు చాలా కాలంవరకూ అజీర్తి లేకుండా నివారించింది ఇది నిదర్శనం!
అసలైన వరకు కోసం Alex C. Mitchem అను పంతకమును చూడండి.

అపాయము లేనట్టివి — శ్రేష్ఠమైనవి
- స్టాండర్డు, నెమిలి, బీగం - కంబి మత్తాబులు!
- రెడ్‌ఫోర్టు, తాజ్ పటాను రకాలు!!
- నెమలిమార్క్ కలర్ పూ మత్తాపులు!!!
- నెమలి, స్వస్తిక్ మార్క్ కేప్ బిళ్లలు!!!!
- నెమలి మార్కు అనేక నూతన రకాలు!!!!!

వీటినే కోరి కొని ఉపయోగించండి.
తయారు చేయువారు:
ది స్టాండర్డు ఫయర్ వర్క్సు ఇండస్ట్రీస్.
టెలిఫోన్ నెం. 57 శివకాశి తపాలుపెట్టె నెం. 32.
డిపోలు
1. 14.బి, ఆండర్సన్ వీధి, జి. టి. మద్రాసు. (ఫోన్: 55776)
2. కేరాప్ పి. ఉప్పేన్‌షా అండ్ సన్స్. పాలక్కాడ్. తిరుచ్చి. (ఫోన్: 786)
మేము తయారుచేయు అన్నిటికిన్ని విక్రయము చేయడానికి ఆక్షేపణ లేదు.

ఫిలిప్స్ ఫిలిట్రా
బి 2 సి 2 77 బి/యు బ్యాటరీ వెర్షన్: 6 వాల్వులు ఎసి/డిసి: 5 వాల్వులు 2 వేవ్ బ్యాండ్‌లు ధర: రు. 195/- నికరం.

ఫిలిప్స్ ఫిలిట్రా డీలక్స్
బి 3 సి 37 బి/యు బ్యాటరీ వెర్షన్: 5 వాల్వులు ఎసి/డిసి: 6 వాల్వులు 3 బ్యాండ్‌లు ధర: రు. 315/- నికరం

ఫిలిప్స్ ఇంటర్నేషనల్
బి 4 సి 37 ఎ/యు (ఎసి డి ఎసి/డిసి) 8 నోవల్ టైప్ వాల్వులు 4 వేవ్ బ్యాండ్‌లు, బ్యాండ్ స్ప్రెడ్‌తో ధర: రు. 476/- నికరం.

ఫిలిప్స్ మేజర్
బి 5 సి 37 ఎ/యు (ఎసి డి ఎసి/డిసి) 8 నోవల్‌టైప్ వాల్వులు 4 వేవ్ బ్యాండ్‌లు, బ్యాండ్ స్ప్రెడ్‌తో ధర: రు. 576/- నికరం.

ఫిలిప్స్ మేస్టరో
బి 6 సి 37 ఎ (ఎసి). 7 నోవల్‌టైప్ వాల్వులు 5 వేవ్ బ్యాండులు బ్యాండ్ స్ప్రెడ్‌తో ధర: రు. 796/- నికరం.

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
ధ్వనిలో కొత్త ప్రపంచం
దక్కుగా వినిపిస్తుంది. శబ్దం వున్నట్టు గ్రహించే నూతన పద్ధతి. అతి సులభంగా పనిచేస్తుంది.
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

ఆనందోత్సాహాలకు సమయం!

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కుటుంబం. అక్టోబర్ 14 న ఆయన జన్మదినోత్సవం జరిగింది.

ఐక్, 69 వ జన్మదినం

అబిలీన్ (కాన్సాస్), అక్టోబరు 14 : అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ వయస్సు నేడు 69: ఈ జన్మదినోత్సవంలో కొంతసేపు తన చిన్నతనాటి పట్టణంలో గడపడానికి గాను ఇక్కడి వుండి, తరువాత ఆయన వాషింగ్టన్‌కు వెడతారు.

అధ్యక్షునికి జన్మదినోత్సవం సందర్భంగా కానుకగా రెండు "కేక్"లు వచ్చాయి. వైట్‌హౌస్‌లో జరిగిన ఉత్సవంలో పార్టీ నాయకులు ఒకటి యిచ్చారు: రెండవది ఐసెన్‌హోవర్ అధ్యక్షత గ్రంథాలయ సంఘం వారు యిచ్చారు: ఈ గ్రంథాలయం కింకు పారితోషికంలో శ్రీ ఐసెన్‌హోవర్ పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ నిర్మాణానికి అప్పుడే 80 లక్షల డాలర్లు వసూలుచేశారు. ఐసెన్‌హోవర్ అధ్యక్షుడుగా వున్నప్పటి, మిలిటరీ నాయకుడుగా వున్నప్పటి రికార్డులను ఈ గ్రంథాలయంలో వుంచుతారు.

రఘునాథ్ సంస్కృత పాఠశాల

భవన నిర్మాణమునకు కృషి

హైదరాబాద్, అక్టోబరు 18 : నిజామాబాద్ లో రఘునాథ్ సంస్కృత పాఠశాలకు భవన నిర్మాణమునకుగాను కృషిజరుగుతోంది.

ఈ కళాశాలకు నిజామాబాద్ పురపాలక సంఘం తగినస్థలాన్ని ఇచ్చివున్నారు.

ఈ నెల 10 వ ఇక్కడి జరిగిన పౌరసభలో భవననిర్మాణమునకు ఉదారముగా విరాళాలుఇచ్చి తోడ్పడవలసిందిగా దాతలకు విజ్ఞప్తిచేశారు. భవన నిర్మాణం సత్వరంగా పూర్తిఅయ్యేనిమిత్తం ధనసహాయం ఇప్పించవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరు, జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తిచేశారు.

1960 నుంచి కాన్పూరులో టర్బో జెట్ విమానాల తయారీ

విదేశాలకు కూడా ఎగుమతిచేసే సంకల్పం

మద్రాసు, అక్టోబరు 13 : 'అవ్-రో-748' అనే కొత్త రకం టర్బో జెట్ రవాణా విమానాల నిర్మాణం, 1960 ద్వితీయార్థంలో ప్రారంభం అవుతుందని భావిస్తున్నట్లు భారత వైమానిక బలం తాలూకు ఎయిర్ ఆఫీసర్ ఎయిర్ వైస్ మార్షల్ హర్ జిందర్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు. మాంచెస్టర్ లోని ఒక బ్రిటిష్ సంస్థ సహాయ సహకారాలతో వీటిని భారత దేశంలోనే తయారుచేస్తారు.

దేశంలో ఇప్పుడు వస్తున్న డకోటాల స్థానే ఈ కొత్తరకం టర్బో ప్రాప్ జెట్ విమానాలను క్రమంగా ప్రవేశపెడతారు. ద్వితీయ వైమానిక కర్మాగారం తయారవుతున్న కాన్పూరులో ఈ విమానాలను నిర్మిస్తారు. కాన్పూర్ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి ప్రారంభించినప్పుడు, అది ఏటా 50 లేక 60 విమానాల దాకా తయారు చేస్తుందనిఎయిర్ వైస్‌మార్షల్ చెప్పారు.

ఈ టర్బోజెట్ విమానాల నిర్మాణంలో కేవలం దేశీయ వస్తు సామగ్రినే వాడుతారు. ఈ పని నుగో అయిదేళ్లలో పూర్తయి అమ్ము ఇస్తున్నట్లు అవుతున్నారు.

భారత దేశంలో కార్మికులకు ఇప్పటికంటే తీలుగవుతుంది కూర్తి కొనటంవల్ల ఈ విమానాల నిర్మాణం, అక్కడికంటె ఇక్కడే చవుకగా ఉంటుందని గూడా ఎయిర్ వైస్ మార్షల్ హర్ జిందర్ సింగ్ విశదం చేశారు.

సుప్రసిద్ధమైన రకాలను కాపీ, ఇంకా ఎలాంటి ప్రయోగాలూ జరుగని ఈ కొత్త రకాల విమానాలను ఎన్నిక చేయటంపై దేశంలో బయలు దేరిన వివాదాన్ని ప్రస్తావించి ఎయిర్ వైస్ మార్షల్ ఇంకా ఈ విధంగా తెలిపారు: 'బ్రిటిష్ సంస్థతో కుదుర్చుకున్న కంట్రాక్టు ప్రకారం, వచ్చే సంవత్సరారంభంలో ఈ విమానాలు ఇంగ్లండులో అమల్లోకి వచ్చేటప్పటికంటే, నియమనిబంధనలు అవి భారతదేశానికి ఇప్పుడు ఎక్కువ అనుకూలంగాను విలువగాను ఉన్నవి. భారత దేశం ఏ విధంగాను నష్టపడకుండా అంగులో తగినన్ని రక్షణలు గూడా పొందుపరచబడ్డవి. ఈ వ్యవహారం గనుక విఫలమైతే, భారతదేశంలో ఈ విమానాలపై వచ్చించిన ప్రతి పెన్నీకి బ్రిటిష్ సంస్థ అచ్చుకోవలసి ఉంటుంది. ఈ కొత్తరకం విమానాల నిర్మాణం, రూపరచన దగ్గరనుంచి నేరుగా తేలుసుకోటానికి భారత ఇంజనీర్లకు, నిపుణులకు అవకాశం కల్పించబడ్డది.

విదేశాలకు ఎగుమతి

దేశంయొక్క అవసరాలు తీరటంతోనే ఈ కొత్తరకం టర్బో ప్రాప్ జెట్ విమానాలను విదేశాలకు ఎగుమతి చేయాలనికూడా భారతదేశం సంకల్పించింది. అవసరమైనచో ఇవి సెంబర్ పరికరాల డివాసు, యాంత్రిక రవాణా పరికరాల డివాసు తినిళ్ళిచేసే నిమిత్తం ఎయిర్ వైస్ మార్షల్ హర్ జిందర్ సింగ్ ఇక్కడికి వచ్చారు.

అన్నిజాతులకు స్వాతంత్ర్యం సాంఘిక సమానత్వం

ప్రపంచ శాంతికి అవసరమని నెహ్రూ: నీగ్రోలకు అహింసామార్గమే శరణ్యం

న్యూయార్క్, అక్టోబరు 18: ప్రపంచంలో స్వాతంత్ర్యానికి, సాంఘిక సమానత్వానికి పూర్తి అవకాశం వుండాలని, అదిలేనప్పుడు ప్రపంచ శాంతి అసంభవం కాగలదనే విశ్వాభిప్రాయాన్ని భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, అమెరికా నీగ్రో పారిశ్రామిక "ఇబాయ్" విలేకరి జరిపిన ఇంటర్వ్యూలో వ్యక్తంచేశారు.

నీగ్రోలు తమకు తాముగా తెల్లజాతుల పెత్తందారీ తనం నుంచి విముక్తిని పొందడానికి అహింస సూత్రమే ప్రధాన ఆయుధం కాగలదనే అభిప్రాయాన్ని కూడా వెల్లడించారు.

దక్షిణ ఆఫ్రికాలో మినహా ప్రపంచంలోని మిగిలిన అన్ని ప్రాంతాలలోను "వివిధ రంగుజాతుల, తెగల పరిస్థితి స్థూలంగా మెరుగుపడినట్లు భావించవచ్చు" అని కూడా భారత ప్రధాని అన్నారు. దక్షిణ ఆఫ్రికాలోని కొద్దిపరిస్థితులు విజ్ఞులైన వారందరికీ బాధ కలిగిస్తున్నదని అంటూ దీని ప్రభావం కేవలం దక్షిణ ఆఫ్రికాలోని రంగుజాతులు, భారతీయుల మీద మాత్రమే కాక, ఆఫ్రికాను పాలిస్తున్న రాజ్యాల మీద కూడ పడుతున్నట్టుగా చెప్పారు:

రంగుజాతుల సమస్యలు ఇంగ్లండులోను, అమెరికాలోవున్నా, ఆయా దేశాల ప్రజాభిప్రాయం విపరీతంగా వీనిని ఖండిస్తూ వుండడం గమనార్హమన్నారు. ఆగ్నేయ ఆసియా, ఇండోనీసియా, ఆఫ్రికా, ఈజిప్టు, ఘనాలలోని రంగుజాతులు- స్వపరిపాలనలో సిద్ధహస్తులై అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని, గత దశాబ్దంలో ఇలా రంగుజాతుల చరిత్రలో పూర్తి మార్పు వచ్చిందని కూడా శ్రీ నెహ్రూ వివరించారు.

ఆధునికమైన రహదార్లు, విజ్ఞానం, సాంకేతికమైన మార్పులు వివిధదేశాల మధ్య, జాతులమధ్య పూర్వంనుంచి వున్న దూరాన్ని, అవరోధాలనుతగ్గించి సాంఘిక న్యాయం అనే సూత్రానికి ప్రధాన్య మిచ్చినవన్నారు. ఈ అవరోధాలనుంచే కమ్యూనిజం అనేది ఉద్భవించి, కేపిటలిజంలో మార్పులు తెచ్చిందని, సాంఘిక న్యాయము నేడు ఆధునిక జాగరిత వ్యవస్థకే పూర్తిగా మార్పు చేసిందని చెప్పారు. అందుచేత స్వాతంత్ర్యం, సాంఘిక సమానత్వం లేనంతవరకు ప్రపంచానికి శాంతిలేదు. నేడు వుండబోదనేది తన నమ్మకంగా వుందని భారతి ప్రధాని స్పష్టంచేశారు.

నీగ్రోలు ఆసియా ఖండాన్ని ప్రపంచానికి వినిపించిన మన్నువు మహాత్మాగాంధీ ఒక్కడు చెప్పినట్టు యాన్ని శ్రీ నెహ్రూ ఇలా వివరించారు:-

"ప్రపంచంలోని నీగ్రోలలో కొద్దిమంది ఇంకా ఇతరుల పాలనక్రింద వుంటున్నారు. తెల్లజాతుల ఆధిపత్యం వారిమీద హెచ్చుగా వుంది. కనక నీగ్రోలు విముక్తికి అహింసమార్గమే చక్కని ఆయుధం కాగలదు. ఇంతకు మించిన మంచిమార్గం వారికి మరొకటి లేదు."

భారతదేశంలోకూడా "రంగుల" సమస్య కలదని, అది పూర్వ కులవ్యవస్థనుంచి వచ్చిందని శ్రీ నెహ్రూ అంగీకరించారు. అయితే భారతి పార్లమెంటరీ ప్రభుత్వం దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని, కులసంబంధమైన ఉద్రేకాలను భేదాలను తగ్గించడానికి బహుశా కొంత వ్యవధి పట్టవచ్చునేమో కాని, దానిని చివరకు నిర్మూలించడము నేడు తథ్యమని గట్టిగా చెప్పారు. కొన్ని సంవత్సరాల కంటె ఇప్పటి పరిస్థితులలో ఇందుకు సంబంధించిన మార్పు చాలా కలదన్నారు.

భద్రతామండలి సభ్యత్వం

యుగోస్లావియాకు లభించే సూచన

విశ్వరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 18 : భద్రతా సంఘంలో జపాన్ స్థానే ఎవరిని ఎన్నుకోవాలనే సమస్య ఇంకా తేలలేదు. యుగోస్లావియాను ఎన్నుకొనే అవకాశం వుంది. నేడు రెండుమార్లు ఓటింగ్ జరిగినా పోలెండు, టర్కీ, యుగోస్లావియాలలో ఏ వోటుదారునికి మూడింట రెండు వంతుల మెజారిటీ రాలేదు. అంతట బ్రిటన్ సూచనపై బల్గేరియాకు ఓటింగ్ జాయిదా వేశారు.

ఈలోగా యుగోస్లావియాను "రాజీ అభ్యర్థిగా" యెంచి ఎన్నుకోవాలని ప్రయత్నాలు జరుగగలవని తెలుస్తున్నది.

చెన్నపురి ఆంధ్రమహాసభ కార్యవర్గం

మద్రాసు, అక్టోబరు 18: ఈ నెల 11 వ తేదీన శ్రీ కె. వి. పోతయ్యాల అధ్యక్షతనను జరిగిన సర్వసభ్య సభా సమావేశంలో 1959-60 సంవత్సరానికి ఈ క్రింది వారిని చెన్నపురి ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు, శ్రీ కె. వి. పోతయ్యాలు, ఉపాధ్యక్షులు: సర్వశ్రీ కాట్టర యం. యస్. గిరి, పి. వి. రామారావు పంతులు, కె. కె. వి. రామానుజరావు, యం. రామాను జరావు యం. యం., గౌరవ కార్యదర్శులు: శ్రీ ఆర్. సుబ్బారావు, శ్రీమతి ఎ. కమలాదేవి, గౌరవ కోశాధికారి: శ్రీ ఉ. అన్నపూర్ణయ్య, సంపాదకులు: శ్రీ ఆర్. నారాయణస్వామి, సమితుల్లు: శ్రీ జి. ఎ. సూరి, సాహిత్య విభాగం: శ్రీ జి. ఎస్. శంకర్, ఆరుబయట ఆటలు: శ్రీ ఆర్. వేణుగోపాల్, నీడపట్టు ఆటలు: శ్రీ జి. లక్ష్మీకాంతంబాయుడు, పుస్తకాలు: శ్రీ ఎస్. పుల్లయ్య.

కార్యవర్గ సభ్యులు: సర్వశ్రీ యం. మనోహరశెట్టి, జి. వేదాచలం, జి. యస్. రాధాకృష్ణన్, యం. జి. కాలకృష్ణన్, ఎ. చంద్రశేఖరం, వి. యస్. గోవిందరాజులునాయుడు, జి. వి. ఎ. సుంగపతినాయుడు, ఎ. నాగోజిరావు, కె. సి. నారాయణస్వామిరెడ్డి, వి. యల్. రెడ్డి.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరిక గా కూర్చొని వుండే వ్యక్తులు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజ్ ద్వారా మీరు డిప్లామా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homeopathic College, (AM) Jullundur City.

ప్రకటన

ఈ హైదరాబాదీ ప్రతినిధి రాష్ట్రీకరణ సూచనలు లేవు. ఆయనతో ఎన్నదగిన లావాదేవీలు జరిపినయెడల తమ వ్యక్తిగత బాధ్యతలోను, కమ సమస్యలకు సిద్ధపడియు చేయగలరని తెలుపుతున్నది. Modi Industries, Modinagar. (U. P.)

1959 లో ఉత్తమమైన చిత్రము
6 వ వారం ... ప్లాజా—మద్రాస్

రోజూ 3 ఆటలు మ॥ 3-15, సా॥ 6-30; రా॥ 9-30

ప్రజాదరణ పొందుటలో కొత్త రికార్డు స్థాపించినది!
పౌరాణిక చిత్రాలలో కూడా, యిలాంటి గగుర్పాట్లు కలిగించే సన్నివేశాలు లేవు.

ఖైదీ నెం.911

* నంద. * పేరుమార్చి.
* పాపి కి పెండ్లి ఇంకా.

ప్రతిష్ఠ ప్రేమించే, ప్రతికుటుంబం ఆదరించే, మన నాగా మ్మగారు వైవిధ్య ఖైదీ కథ! 6 ఇంపైన పాటలతో నున్న, అలరించతగిన చిత్రం.

సంగీతం : దక్షిణామూర్తి.

విశాలాంధ్ర అంతటా విజయ భేరి మోగిస్తున్న

2 వ వారం

రసతత్వరగాథ రమణీయ రూపకల్పన

శ్రీ వేంకటరమణా వారి

బాలనాగమ్మ

దర్శకత్వం....వేదాంతం రాఘవయ్య * సంగీతం...టి.వి.రాజు

చిత్రానువాదం...డి.యన్.రాజు + ఎస్.యన్.రాజు + పి.వెంకటపతి రాజు

FLOODLIGHT

ఆంధ్రప్రదేశ్, మైసూరులలో విజయధంకా మ్రోగిస్తున్న

10 వ వారం

రాజ్యం పిక్చర్సు

కృష్ణలీలలు

ప్రొడ్యూసర్: రాజ్యం + డైరెక్షన్: జంపన M.A. B.ED.

ఆంధ్రపంపిణీ: నవయుగ — మైసూరు: రాజశ్రీ

PRASADS

25 వ వారం

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

ఇల్లరికం

దర్శకత్వం...టి.ప్రకాశరావు + చిత్రానువాదం...ఎ.వి.సుబ్బారావు

నవయుగ రిలీజ్

RAMDASK

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21742; Hyderabad 5703.